## కవులకలాల కవితాసమ్మేళనం



అక్కినరిసింహగౌడ్ సన్మానిస్తున్న దృశ్యం

**కొత్తూర్, జనవరి 20, ప్రభాతవార్త :** హైదరాబాద్ చిక్కడపల్లి త్యాగరాయ గాన సభలో కవులకలాల కవితా సమ్మేళనంలో పాల్గొన్న కొత్తూర్ మండల వాసికి అరుదైన గౌరవం. చిక్కడపల్లి త్యాగరాయ గణసభలో కలం స్నేహం వారి ఆధ్వర్యంలో శనివారం కవుల కలాల కవితాసమ్మేళనం కార్యక్రమం నిర్వహించారు. కొత్తూర్ మండలం మల్లాపూర్ గ్రామానికి చెందిన అక్కి నర్సింలు గౌడ్ పాల్గొన్నారు. శ్రీరావు గిరిధర్ ఐపీఎస్ చేతుల మీదుగా ఆయనని ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ....ఇలాంటి మహోన్నతమైన సభలలో తనను గుర్తించి ఆహ్వానించి తనకు సన్మానం చేయడం గర్వంగా భావిస్తున్నానన్నారు. ఈకార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు గోపాల్ ఆచార్య, అరుణ, రాధా కుసుమ, ఇతర కవులు తదితరులు ఉన్నారు.

రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

## యువతి యువకులు నూతన ఓటరుగా నమోదు చేసుకోవాలి

### అదనపు కలెక్టర్ లింగ్యానాయక్



ఓటరు నమోదును పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్

**బొంరాస్‌పేట్, జనవరి20, ప్రభాతవార్త :** బొంరాస్‌పేట్ మండల పరిధిలోని బొంరాస్‌పేట్, మెట్లకుంట గ్రామాలలో పర్యటించిన వికారాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్ యువతి, యువకులు నూతన ఓటర్లుగా నమోదు చేసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమంలో భాగంగా జనవరి 1వ తేది వరకు 18 సంవత్సరాలు నిండిన యువతి, యువకులు నూతన ఓటర్లుగా నమోదు చేసుకోవాలన్నారు. తహసీల్దార్ వెంకటేష్, ఆర్ఐ రవిచారి, రెవెన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి

## ఖరీఫ్‌కు సంబంధించి సీఎంఆర్ రైస్ టార్గెట్ పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి

**వికారాబాద్, జనవరి 20, ప్రభాతవార్త:** ఖరీఫ్‌కు సంబంధించిన సిఎంఆర్ రైస్ టార్గెట్ వారం రోజుల్లోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి సూచించారు. శనివారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఖరీఫ్ కు సంబంధించిన సీఎంఆర్ టార్గెట్ పై రైస్ మిల్లర్లు, పౌరసరఫరాల అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాకు నిర్దేశించిన టార్గెట్‌కు కగుణంగా ఖరీఫ్ టార్గెట్లను పూర్తిచేసి అందజేయలన్నారు. జిల్లాలోని రైస్ మిల్లర్స్ కలిసికట్టుగా టార్గెట్‌ను అధిగమించేందుకు ప్రత్యేక చొరవ చూపాలని కలెక్టర్ సూచించారు. రైస్ మిల్లర్లు అందరూ జిల్లాను యూనిట్‌గా తీసుకొని పనిచేయాలని తెలిపారు. మిల్లర్లు తమ టార్గెట్‌ను పూర్తి చేయనట్లయితే చర్యలు తప్పవని అన్నారు. పౌరసరఫరాల అధికారులు విధుల పట్ల నిర్లక్ష్యం వహించకుండా పనులు చేపట్టాలన్నారు. రైస్ మిల్లర్లు, అధికారులు తమ విధులను సక్రమంగా నిర్వహించినట్లయితే రైతులకు లాభసాటిగా ఉంటుందని కలెక్టర్ తెలిపారు. రైతులకు లాభం జరిగే క్రమంలో జిల్లా యంత్రాంగం తమ సహకారం ఖచ్చితంగా ఉంటుందని ఆయన అన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్, జిల్లా పౌరసరఫరాల అధికారి రాజేశ్వర్, జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బాలేశ్వర్‌గుప్త తదితరులు పాల్గొన్నారు.

## అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలి

### ఎమ్మెల్సీ మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి



సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే

**తాండూరు, జనవరి 20, ప్రభాతవార్త :** గ్రామాల అభివృద్ధికి అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి, తాండూరు ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డిలు తెలిపారు. శనివారం తాండూరు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ అనితాగౌడ్ అధ్యక్షతన నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామాలలో నెలకొన్న సమస్యలపై చర్చించారు. గ్రామాలలో నెకొన్న సమస్యలను ఆయా గ్రామ సర్పంచులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం వారు మాట్లాడుతూ.. గ్రామాల అభివృద్ధికి అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. గ్రామాలలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ది పనులను వెంటనే పూర్తి చేయాలని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తప్పకుండా అమలు చేస్తామని అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి సహకారంతో తాండూరు ప్రాంతానికి అధిక నిధులు తీసుకువచ్చి గ్రామ పంచాయితీల అభివృద్దికి కృషి చేస్తామని తెలిపారు. తాండూరు ప్రాంతాన్ని జిల్లాలోనే ఆదర్శంగా తీర్చిదిద్దుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, వివిద శాఖల అధికారులు, గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

## 40కిలోల గంజాయి పట్టివేత

**తాండూరు, జనవరి 20, ప్రభాతవార్త :** వికారాబాద్ జిల్లా తాండూరులో ఎక్సైజ్ అధికారులు సుమారు 40కిలల్ గంజాయిని పట్టుకొన్నారు. ఈ మేరకు తాండూరు ఎక్సైజ్ సీఐ అనంతయ్య వివరాలు వెల్లడించారు. వికారాబాద్ జిల్లా ఎక్సైజ్ సూపరిండెంట్ డాక్టర్ నవీన్‌చంద్ర ఆదేశాల మేరకు భువనేశ్వర్ నుండి పూణే వెళ్లే కోనార్క్ ఎక్స్‌ప్రెస్‌ను తాండూరు రైల్వే స్టేషన్‌లో తనిఖీ చేయడం జరిగిందని తెలిపారు. తనఖీలో తమిళనాడుకు చెందిన ఫిటర్ ఫ్రాన్సెస్ అనే వ్యక్తి అక్రమంగా గంజాయి తరలిస్తున్నట్లు గుర్తించి 40.5కేజీల గంజాయిని స్వాదీనం చేసుకోవడం జరిగిందని, ఫిటర్‌ను అదుపులోకి తీసుకోవడం జరిగిందని వివరించారు. అతన్ని విచారించగా ఎండు గంజాయిని ఒరిస్సా రాష్ట్రంలోని ఫారెస్ట్ ప్రాంతంలో కొనుగోలు చేసి కోణార్క్ ట్రైన్ ద్వార పూణేకు తరలిస్తున్నట్లు తెలిసిందని అన్నారు. ఆ వ్యక్తిపై ఎన్‌డిపిఎస్ యాక్ట్ -1985 ప్రకారం కేసు నమోదు చేసి మెజిస్ట్రేట్ ఆదేశాల మేరకు పరిగి సబ్ జైల్‌కు తరలించడం జరిగిందని వెల్లడించారు. తనఖీలలో వికారాబాద్ డిటిఎఫ్ సిఐ దన్వంత్‌రెడ్డి, ఎస్ఐ కోటేశ్వర్, చంద్రకాంత్‌రెడ్డి, చిన్నరాముడు, సిబ్బంది తదితరులు పాల్గొన్నాట్లు తెలిపారు.



గంజాయిని ప్రవేశపెట్టి వివరాలు వెల్లడిస్తున్న ఎక్సైజ్ పోలీసులు



# మహేశ్వరం నియోజకవర్గంలో మారుతున్న రాజకీయాలు

### కాంగ్రెస్ వైపు చూస్తున్న బీఆర్ఎస్, బీజేపీ పార్టీల నాయకులు

### చక్రం తిప్పుతున్న కేఎల్ఆర్

**మహేశ్వరం, జనవరి 20 ప్రభాతవార్త :** మహేశ్వరం నియోజకవర్గంలో బీఆర్ఎస్ రాజకీయ పార్టీలకు రాజీనామాలు చేసి అధికార పార్టీలో చేరడానికి పలువురు సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మాజీ సర్పంచ్‌లు, ఇతర అనుబంధ సంఘాల నాయకులు సిద్దమవుతున్నట్లు ప్రచారం జోరుగా సాగుతుంది. ఇప్పటికే కొంత మంది బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారు. కాంగ్రెస్ పార్టీ శాసన సభ్యుడు మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో పార్టీలోకి చేరడానికి సిద్ధమవుతున్నట్లు ప్రచారం కొనసాగుతుంది. ఇప్పటికే కొంతమంది సీనియర్ నాయకులు కేఎల్ఆర్‌తో సమావేశమైనట్లు తెలుస్తుంది. మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా చివరి క్షణంలో రంగంలోకి దిగి ఓటమి చెందిన కేఎల్ఆర్ పార్టీని చక్కదిద్దే పనిలో నిమగ్నమయ్యారు. ప్రతిపక్ష పార్టీలకు దీటుగా కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడానికి కేఎల్ఆర్ హ్యాయ ప్రతిహ్యాయాలతో ఎన్నికల తర్వాత తుక్కుగూడ, జల్‌పల్లి, బడంగ్‌పేట్, మీర్పేట్, మున్సిపాలీటీలు, కార్పొరేషన్ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, ముఖ్య నేతలతో తరుచుగా పార్టీ సమీక్షలు నిర్వహిస్తున్నారు. తుక్కుగూడలోని ఫాంహౌస్, పార్టీ కార్యాలయంలో వారానికి రెండు దఫాలుగా పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశమవుతున్నారు. గత కొంత కాలం క్రితం కాంగ్రెస్ పార్టీకి రాజీనామ చేసి పాత కాంగ్రెస్ పార్టీ క్యాడర్‌తో బీఆర్ఎస్, బీజేపీ నాయకులకు కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానిస్తున్నారు.

గతంలో కాంగ్రెస్ పార్టీ నుంచి ఎమ్మెల్యేగా గెలిచిన కేఎల్ఆర్ మహేశ్వరం నియోజకవర్గంలో పాగా వేయడానికి చకచక పావులు కలుపుతున్నారు. తన ఓటమికి ప్రధానంగా కారణమైన కొన్ని ప్రాంతాల్లోని ఆయా మతాలు, ఆయా కులాలకు చెందిన ప్రజలను కాంగ్రెస్ వైపు తిప్పుకోవడానికి శ్రీకారం చుడుతున్నారు. అందులో భాగంగా తుక్కుగూడ నివాసి మహేశ్వరం మండల బీఆర్ఎస్ మండల అధ్యక్షురాలు పద్మభాస్కర్‌రెడ్డి శనివారం తన అనుచరులతో కేఎల్ఆర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. దీంతో ఒక్కసారిగా కాంగ్రెస్ పార్టీలోకి మరింత మంది సీనియర్ నాయకులు, సర్పంచులు ఆయా గ్రామాల నుంచి కేఎల్ఆర్ సమావేశం అవుతున్నట్లు జోరుగా ప్రచారం సాగుతుందన్నారు. ముందుగా ఊహించినట్లే సంక్రాంతి పండుగా తర్వతా బీఆర్ఎస్ పార్టీనుండి అనేక మంది కాంగ్రెస్ పార్టీలోకి వస్తారనే, రావడానికి సిద్ధమవుతున్నారనే దానికి పద్మభాస్కర్ రెడ్డి ఉదాహరణగా పేర్కొనవచ్చన్నారు. త్వరలో మరో కొంతమంది బీఆర్ఎస్, బీజేపీ నాయకులు కాంగ్రెస్ పార్టీలోకి వస్తారని ప్రచారం కొనసాగుతుంది. బీఆర్ఎస్, బీజేపీ నాయకులు మాత్రం కాంగ్రెస్ పార్టీలో చేరడం లేదని పేర్కొంటున్నప్పటికి సీనియర్ నాయకురాలు పద్మ భాస్కర్‌రెడ్డి పార్టీని వీడడం బీఆర్ఎస్ పార్టీ నాయకులు కొంత షాక్ గురవుతున్నారు.



విద్యార్థులకు గైడ్స్‌ను పంపిణీ చేస్తున్న ఎంఐఎం అధినేత అసదుద్దీన్

## చదువుతోనే ఉన్నత విలువలు

### మైనార్టీ విద్యార్థులకు అండగా ఉంటాం

### ఎంఐఎం అధ్యక్షులు ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ

**తాండూరు, జనవరి 20, ప్రభాతవార్త :** సమాజంలో విద్యార్థులు చదువులోనే ఉన్నత విలువలు పొందగలుగుతారని ఎంఐఎం పార్టీ అధినేత అసదుద్దీన్ ఓవైసీ అన్నారు. శనివారం తాండూరు పట్టణంలోని సమద్ ఫంక్షన్ హాల్‌లో పదవ తరగతి మైనార్టీ ఉర్దూమీడియం విద్యార్థులకు ఆల్‌ఇన్‌వన్ గైడ్స్‌ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంఐఎం పార్టీ అధినేత అసదుద్దీన్ ఓవైసీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమాజంలో విద్యార్థులకు చదువుతోనే ఉన్నత విలువలు పొందగలుగుతారని అన్నారు. మైనార్టీ విద్యార్థులు ఉర్దూ మీడియం విద్యను తక్కువగా అంచనా వేయవద్దన్నారు. ప్రస్తుతం ఉర్దూ మీడియం చదివన ఎంతో మంది విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకొని డాక్టర్లు, లాయర్లతో పాటు వివిద వృత్తులలో స్థిరపడ్డారని గుర్తు చేశారు. గతంలో తెలంగాణ ప్రభుత్వం మైనార్టీల కోసం రెసిడెన్సియల్ పాఠశాలలను కూడా ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రభుత్వం ప్రోత్సాహంతో ఎంతో మంది విద్యార్థులు ఉన్నత చదువులు చదువుతున్నారని అన్నారు. నిరుపేద మైనార్టీ విద్యార్థులకు అండగా ఉంటామని తెలిపారు. గత కొన్నేళ్లుగా మైనార్టీ నిరుపేద విద్యార్థుల కోసం ఉచితంగా గైడ్స్‌ను పంపిణీ చేస్తున్నాట్లు తెలిపారు. తల్లిదండ్రులు కూడా విద్యార్థులను ప్రోత్సహించాలని అన్నారు. విద్యార్థులు కష్టపడి చదువుకొని తల్లిదండ్రులకు, సమాజానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థులకు ఆల్‌ఇన్‌వన్ గైడ్స్‌ను పంపిణీ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఐఎం పార్టీ తాండూరు పట్టణ అధ్యక్షులు హాదీ, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బేటీ బచావో-బేటీ పడావో పథకంలో భాగంగ

## ఈ నెల 24న జాతీయ బాలికల దినోత్సవం

### అదనపు కలెక్టర్ అభిషేక్ ఆగస్త్య చేతులమీదుగా పోస్టర్ ఆవిష్కరణ



జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగ పోస్టర్ విడుదల, ప్రతిజ్ఞ బ్యానర్‌పై సంతకాలు చేస్తుండగ పరిశీలిస్తున్న మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ ఆగస్త్య, పాల్గొన్న జిల్లా అధికారులు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జనవరి 20, ప్రభాతవార్త**

బేటీ బచావో-బేటీ పడావో పథకంలో భాగంగ ఈ నెల 24వ తేదీన జాతీయ బాలికల దినోత్సవం మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ ఆగస్త్య పోస్టర్‌ను ఆవిష్కరించారు. శనివారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని ప్రాంగణంలో ఆ పోస్టర్‌పై జిల్లా అధికారులు సంతకాలు చేస్తున్న వాటిని ఆయన పరిశీలించారు. జనవరి 24న జరిగే జాతీయ బాలికల దినోత్సవాన్ని వారం రోజుల పాటు కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు మేడ్చల్ జిల్లా సంక్షేమ అధికారి ఎం.కృష్ణారెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అభిషేక్ ఆగస్త్య పాల్గొని పోస్టర్స్ విడుదల చేసి ప్రతిజ్ఞ బ్యానర్‌పై సంతకాలు చేశారు. ఆయనతో పాటు పలువురు అధికారులు కూడ సంతకాలు చేయటంతో పాటు ఇతరుల నుంచి సంతకాలు సేకరణ నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ, డిఇఓ, సిడిపిఓ, సిబ్బంది పాల్గొన్నారు.

# ఉత్తమ పోలీసులకు సేవా పతకాలు

### భవిష్యత్‌లో మరిన్ని పతకాలను సాధించాలి : సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి



**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి హైదరాబాద్, జనవరి 20 ప్రభాతవార్త :** విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచి భవిష్యత్‌లో మరిన్ని పతకాలను సాధించాలని సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి పేర్కొన్నారు. విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పోలీసు సిబ్బంది సైబరాబాద్ పోలీస్ కమీషనరేట్‌లోని మెయిన్‌లోని కాన్ఫరెన్స్ హాల్లో సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి, ఐపీఎస్ చేతుల మీదుగా పోలీస్ సేవా పతకాలను అందుకున్నారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ... ప్రజా రక్షణ, విధి నిర్వహణలో అసామాన్యమైన ప్రతిభను కనబరిచిన పోలీస్ సిబ్బందికి గుర్తింపునిచ్చేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సేవా పతకాలను ఇస్తాయన్నారు. తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర అవతరణ దినోత్సవం రోజు కొత్త సంవత్సరంలో ఈ పతకాలను అందజేస్తుందన్నారు. 2023 సంవత్సరానికి సైబరాబాద్ పోలీసు కమీషనరేట్ పరిధిలో 138 మంది పోలీసు సిబ్బందికి పతకాలను అందజేశామన్నారు. ఇందులో 58 ఉత్కృష్ట, 80 సేవా పతకాలను అందజేశా మన్నారు. వీరిలో కానిస్టేబుల్ నుంచి ఏడీసీపీ ర్యాంక్ వరకు ఉన్నారన్నారు. పోలీసు శాఖలో విధులు నిర్వహించడం, అందులో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఎటువంటి రిమార్కులు లేకుండా పతకాలు స్వీకరించడం ఆనందదాయకమని, ఇదే స్ఫూర్తితో విధుల పట్ల అంకిత భావంతో, మంచి ప్రతిభను కనబరిచి, ప్రజలకు పోలీసు వారి సేవలను అందించాలని. అదేవిదంగా పోలీసు శాఖకు మంచి పేరు ప్రతిష్టలు వచ్చేలా విధులు నిర్వహించాలని తెలి పారు. సైబరాబాద్ ట్రాఫిక్ జాయింట్ సీపీ నాయక్, ఐపీఎస్ మాట్లాడుతూ... సేవా పతకాలను అందుకున్న వారికి అభినందలు తెలిపారు. సేవా పతకాలను అందుకోవడం వల్ల సిబ్బందిలో ఉత్సాహాన్ని నింపడం తో పాటు వారికి ఆదర్శంగా తీసుకుంటారన్నారు. అలాగే ఇతర సిబ్బంది కూడా పతకాలు అందుకున్న వారిని స్ఫూర్తిగా తీసుకుని తాము కూడా పతకాలను సాధించేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డీసీపీ అడ్మిన్ రవి చందన్‌రెడ్డి, సీఏఆర్ హెడ్ క్వార్టర్స్ ఏడీసీపీ, ఏసీపీలు, సీఏఓ గీత, ఇన్‌స్పెక్టర్, ఆర్ఐలు, సెక్షన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





ఉత్తమ ప్రతిభ కనబరిచిన పోలీసులకు పతకాలు అందజేస్తున్న సీపీ అవినాష్ మహంతి

# ఈ నెల 25న జాతీయ ఓటరు దినోత్సవం

### జిల్లాకు విచ్చేయనున్న రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందర్యరాజన్

### జెఎన్‌టియులో ముందస్తు ఏర్పాట్ల పరిశీలన



ముందస్తు ఏర్పాట్ల కోసం పర్యటించి పరిశీలించిన రాష్ట్ర ఎన్నికల జాయింట్ సిఇఓ సర్ఫరాజ్, జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్‌రోస్, జిల్లా కలెక్టర్ గౌతమ్, పలువురు అధికారుల దృశ్యం

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జనవరి 20, ప్రభాతవార్త**

ఈ నెల 25వ తేదీన జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగ మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా పరిధిలోని కూకట్‌పల్లి జెఎన్‌టియులో జరిగే కార్యక్రమంలో రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందర్యరాజన్ పాల్గొంటున్నందున ముందస్తు ఏర్పాట్ల నిమిత్తం రాష్ట్ర ఎన్నికల జాయింట్ సిఇఓ సర్ఫరాజ్, జిహెచ్ఎంసి కమిషనర్ రొనాల్డ్‌రోస్, మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్‌లు సందర్శించి పరిశీలించారు. శనివారం మేడ్చల్ జిల్లా పరిధిలోని జెఎన్‌టియును అధికారుల బృందం పర్యటించి గవర్నర్ రాక సందర్భంగ అవసరమైన ఏర్పాట్లపై పరిశీలించారు. ఎలాంటి లోటు పాట్లు లేకుండ అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గవర్నర్ తమిళిసై మాట్లాడే సమయంలో సభావేధికతో పాటు పాల్గొనే విఐపిల కోసం వసతులను ఏర్పాట్లను పరిశీలించారు. సంబంధిత అధికారులు ఏర్పాట్లను పకడ్బంధీగ చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగ మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ మాట్లాడుతూ ఈ నెల 25న జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకుని జెఎన్‌టియులో జరిగే కార్యక్రమంలో గవర్నర్ పాల్గొనటం జరుగుతుందన్నారు. ఇప్పటి నుంచే అధికారులు అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమానికి వచ్చే వారి విషయంపై పోలీసులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ అభిలాష్ అభినవ్, ఖైరతాబాద్ జోనల్ కమిషనర్ వెంకటేశ్, ఆర్డీఓ శ్యామ్ ప్రకాశ్, పోలీసు అధికారులు, జెఎన్‌టియు అధికారులు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఓటరు నమోదు పారదర్శకంగా ఉండాలి

### జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి



ఓటరు నమోదు ప్రత్యేక శిబిరాన్ని సందర్శించి పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి

**వికారాబాద్, జనవరి 20, ప్రభాతవార్త:** ఓటరు నమోదు ప్రక్రియ పారదర్శకంగా ఉండేలా బూతు స్థాయి అధికారులు పనిచేయాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి సూచించారు. ప్రత్యేక ఓటురు నమోదు కార్యక్రమంలో భాగంగా శనివారం సంగం లక్ష్మీబాయి ఉన్నత పాఠశాలల ఆవరణలో ఏర్పాటుచేసిన ప్రత్యేక శిబిరాన్ని కలెక్టర్ సందర్శించారు. ఓటరు నమోదు, ఓటర్ ఐడి కార్డులో మార్పులు, చేర్పులపై వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించాలని బిఎల్ఓ లకు కలెక్టర్ సూచించారు. ఓటరుగా రెండుసార్లు నమోదు అయినట్లయితే వాటిని పరిశీలించాలని, 20 సంవత్సరాలు దాటిన వ్యక్తులు ఓటరుగా నమోదు చేసుకుంటే వాటిని సైతం క్షుణ్ణంగా పరిశీలించి ధ్రువీకరించాలని కలెక్టర్ తెలిపారు. ఓటరు జాబితాలో తొలగింపులు, దిద్దుబాట్లకు సంబంధించి వచ్చిన దరఖాస్తులను పరిశీలించాలని ఆయన తెలిపారు. ఆన్లైన్ లో ద్వారా వస్తున్న దరఖాస్తులపై కలెక్టర్ బిఎల్ఓ లను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట వికారాబాద్ తహసిల్దార్ లక్ష్మీనారాయణ తదితరులు ఉన్నారు.

## సంక్షేమ సంఘాలు అభివృద్ధిపై

### దృష్టి సారించాలి: వడ్డేపల్లి రాజేశ్వరరావు



వడ్డేపల్లి రాజేశ్వరరావు సన్మానిస్తున్న నూతన కార్యవర్గం సభ్యులు

కెపిహెచ్‌బి కాలనీ, జనవరి 20, ప్రభాతవార్త: సంక్షేమ సంఘాల నిర్వాహకులు స్థానికంగా జరిగే అభివృద్ధి విషయంలో దృష్టి సారించాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర రావు సూచించారు. వివేకానందనగర్‌లో వడ్డేపల్లి రాజేశ్వరరావు స్వగృహంలో ఫతేనగర్ శివాలయం హట్స్ నూతన కార్యవర్గం సభ్యులు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరారవును శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులు రాజేశ్వరారవుని శాలువాతో సత్కరించారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని వడ్డేపల్లి రాజేశ్వరరావు సన్మానించి, అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నూతన అధ్యక్షులు నర్సింహులు, సెక్రటరీ కుర్మయ్య, ఉపాధ్యక్షులు కృష్ణ, నర్సింహులు, బిజెపి నియోజకవర్గ ఓబీసీ కో కన్వీనర్ సతీష్‌గౌడ్ తదితరలు పాల్గొన్నారు.

## బాల రామునికి వెండి మొలతాడు, బంగారు కాళ్ల కడియాలు



మొలతాడు, కడియాలు చూపుతున్న ప్రతినిధులు

అల్వాల్, జనవరి 20 ప్రభాతవార్త: ఆయోధ్య బాల రామునికి వెండి మొలతాడు, బంగారు కాళ్ళ కడియాలు రామాంజనేయ చారిటబుల్ ట్రస్ట్ ప్రధానం చేయనున్నది. శనివారం అల్వాల్ శ్రీ బాలాజీ వెంకటేశ్వర ఆలయంలో బాల రామునికి అందించనున్న వస్తువులను ప్రతినిధులు చూపడం జరిగింది. బాలాజీ ఆలయంలో వస్తువులకు పూజలు చేశారు. ఆదివారం నగరం నుంచి బయలు దేరి ఆయోద్యలో రాములు వారికి సమర్పిస్తామని ట్రస్ట్ నిర్వాహకురాలు అలివేలు వాణి తెలిపారు. ఐదు శతాబ్ధాలు కల నెరవేనున్న నేపథ్యంలో ఉదతా భక్తి తనకు చేతనైన విధంగా శ్రీరాములు వారికి నగలు చేయించినట్లు తెలిపారు.

## గణేష్ దేవాలయంలో స్వచ్ఛ అభియాన్



సికింద్రాబాద్ గణేష్ దేవాలంయలో స్వచ్ఛ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న బిజెపి నేతలు పిట్ల నాగేశ్, భగవంత్ రావ్ తదితరులు

కంటోన్మెంట్, జనవరి 20 ప్రభాతవార్త: భాగ్య నగర్ గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో శనివారం సికింద్రాబాద్ స్టేషన్ సమీపంలోని శ్రీ గణేష్ దేవాలయంలో స్వచ్ఛ మందిర్ అబియాన్‌లో భాగంగా అలయంలోని దేవాలయాలను, ఆలయ ప్రాంగణాన్ని శుద్ధి చేశారు. బిజెపి నేత పిట్ల నాగేశ్ ఆధ్వర యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో గణేష్ ఉత్సవ సమితి డాక్టర్ భగవంత్‌రావ్, ఉపాధ్యక్షులు కరోడీమాల్, ప్రతినిధులు రాహుల్ స్వాగత్, అడ్వకేట్ శశిధర్, సురేశ్,రవింద్రనాథ్ పాల్గొన్నారు.

## ఐఎన్‌టీయూసీ జెండా దిమ్మె పునర్నిర్మాణాన్ని అడ్డుకుంటున్న సూపరింటెండెంట్

### యూనియన్ నాయకులు చారి

నాచారం, జనవరి 20 ప్రభాతవార్త: నాచారం ఇఎస్ఐ ఆసుపత్రి ఆవరణలో ఐఎన్‌టీయూసీ జెండా దిమ్మె పునర్నిర్మాణాన్ని సూపరింటెండెంట్ అడ్డుకోవడం దారుణమని పబ్లిక్ హెల్త్ అండ్ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ (ఐఎన్‌టీయూసీ) యూనియన్ అధ్యక్షుడు పి.నగేష్ చారి పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన నాచారం ఇఎస్ఐ ఆసుపత్రి ఆవరణంలో శనివారం మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా తమ యూనియన్ జెండా దిమ్మె ఇక్కడ ఉందని ఇటీవల పక్కనే ఉన్న చెట్లు ఏపుగా పెరుగడంతో వేర్లు భూమిలోకి వెళ్లాయని దీంతో దిమ్మె కూలిపోయిందని అందుకోసమే తాము పక్కనే దిమ్మెను కడుతున్నామని చెప్పారు. దిమ్మెను కట్టిన సమయంలో సూపరెండెంట్ ఎలాంటి అభ్యంతరం చెప్పలేదని రంగులు వేసే సమయంలో సెక్యూరిటీ వారు వచ్చి తమ దిమ్మెకు రంగులు వేయవద్దని హెచ్చరిస్తున్నారని చెప్పారు. ఇదే ప్రాంతంలో పలు యూనియల్ల దిమ్మెలున్నాయని వారికి లేని అభ్యంతరం తమకు మాత్రమే ఎందుకని ప్రశ్నించారు. తమ కాంగ్రెస్ పార్టీకి అనుభందమైన ఐఎన్‌టీయూసీ దిమ్మెను అడ్డుకో వడం సమంజసం కాదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి జెండా దిమ్మెకు రంగులు వేసుకోవడానికి అనుమతి నివ్వాలని కోరారు.

## దేవాదాయ ధర్మాదాయ శాఖను రద్దు చేయాలి

### భారత్ నేషనలిస్ట్ ఫోరం వ్యవస్థాపకులు రాజు కొత్తకోట



నిరసన తెలుపుతున్న భారత్ నేషనలిస్ట్ ఫోరం నాయకులు

ముషీరాబాద్, జనవరి 20, ప్రభాతవార్త: దేవాలయాలలో పెరిగిపోతున్న దోపిడీని అరికట్టాలంటే తక్షణమే దేవాదాయ ధర్మాదాయ శాఖను రద్దు చేయాలని భారత్ నేషనలిస్ట్ ఫోరం వ్యవస్థాపకులు రాజు కొత్తకోట డిమాండ్ చేశారు. శనివారం భారత్ నేషనలిస్ట్ ఫోరం ఆధ్వర్యంలో ఇందిరాపార్కు ధర్నాచౌక్ లో ఎండోమెంట్ చట్టాన్ని రద్దు చేయాలని, సనాతన ట్రస్టును ఏర్పాటుచేయాలని డిమాండ్ చేస్తూ పెద్ద ఎత్తున ధర్నా చేపట్టారు. ఈ ధర్నానుద్దేసించి రాజు మాట్లాడుతూ హిందూ దేవాలయాలకు సంబంధించిన భూములు రక్షించబడాలంటే దేవాలదాయ శాఖను రద్దు చేయటమే మార్గమని స్పష్టం చేశారు. ఫోరం అధ్యక్షులు రాంబాబు ధ్యాస మాట్లాడుతూ హిందూ సాంస్కృతిక కేంద్రాలైన దేవాలయాలను వ్యాపార కేంద్రాలుగా మార్చారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఫోరం కార్యదర్శి వంశీకృష్ణ, నాయకులు మల్లికార్జున్, మాతా శివపార్వతి పాల్గొన్నారు.

## హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు

సికింద్రాబాద్, జనవరి 20 ప్రభాతవార్తః ఆయోధ్యలో ఈనెల 22న జరిగే శ్రీరామచంద్రమూర్తి విగ్రహ ప్రాణప్రతిష్ట జరుగున్న సందర్భంగా సీతాఫల్‌మండి నామాలగుండులోని శ్రీ వీరాంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు జరుపనున్నట్లు ఆలయ మాజీ చైర్మన్ కాచం రాము తెలిపారు. ఇదుకు సంబంధించిన గోడపత్రికను శనివారం ఆలయంలోని హనుమాన్ విగ్రహం వద్ద ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కాచం రాము మాట్లాడుతూ శ్రీరామచంద్రమూర్తి విగ్రహ ప్రాణత్రిష్ట జరిగే కార్యాక్రమం అత్యంత భక్తిశ్రద్దలతో జరుపుకోవాలని కోరారు. సోమవారం సాయంత్రం 6ః30గంటలకు ఆలయంలో హనుమాన్ చాలీసా, శ్రీరామ తారక మంత్ర పఠనము, అనంతరం హనుమాన్ సమేత శ్రీ సీతారామచంద్రస్వామి వారికి మహాహారతి నిర్వహించనున్నట్లు తెలిపారు. అనంతరం తీర్ధ ప్రసాదాలు స్వీకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యాక్రమంలో నిర్వాహకులు మనీష్‌రాజ్, మహదేవన్ రవి, సాయికుమార్ యాదవ్, నవీన్ డీజే తదితరులు పాల్గొన్నారు.

## అయోధ్యలో జరిగే వేడుకలను విజయవంతం చేయాలి



కరపత్రం ఆవిష్కరిస్తున్న శ్రీనివాస్ ముదిరాజ్,బుచ్చిరెడ్డి

హైదరాబాద్, జనవరి 20,ప్రభాతవార్త: 22న జరిగే అయోధ్యవేడుకలను విజయవంతం చేయాలని కరసేవకులు, రామభక్తులు చింతల శ్రీనివవాస్ ముదిరాజ్, నాయిని బుచ్చి రెడ్డి పిలుపునిచ్చారు. ఈమేరకు శనివారం అంబర్‌పేట్ జైస్వాల్ గార్డెన్‌లోని సామాజిక భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ 1990 సంవత్సరంలో జరిగిన కరసేవలో ప్రాణాలకు తెగించి 11రోజులపాటు జైలుజీవితం గడపడం జరిగిందన్నారు. శ్రీరాముడి గుడినిర్మాణం కోసం ఎంతోమంది కరసేవకులు బలిదానాల తర్వాత అయోధ్యలో శ్రీరాముని విగ్రహం ప్రాణ ప్రతిష్ట ఈనెల 22న జరగుతుందన్నారు. కావున యావత్ దేశమే కాకుండా ప్రపంచంలోని హిందువులందరూ ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించాలన్నారు. అలాగే సాయంకాలం ప్రతి ఒక్కరూ తమ ఇళ్లలో ఐదుదీపాలను వెలిగించి దీపావళిలా పండగను చేసుకోవాలన్నారు.

## కాంగ్రెస్ పార్టీ పైలాన్‌కు మరమత్తులు చేయాలి

మెహిదీపట్నం, జనవరి 20, ప్రభాతవార్త : నానల్‌నగర్‌లోని కాంగ్రెస్ పార్టీకి చెందిన పైలాన్‌కు మరమత్తులు చేయాలని కోరుతూ శనివారం కాంగ్రెస్ పార్టీ కార్వాన్ నియోజకవర్గ ఏ-బ్లాక్ అధ్యక్షులు కూరాకుల క్రిష్ణ ఆధ్వర్యంలో జీహెచ్‌ఎంసీ అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కూరాకుల క్రిష్ణ మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీ 82వ ప్లీనరీ సమావేశాల సందర్భంగా నానల్‌నగర్‌లో 2006వ సంవత్సరంలో పైలాన్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని, గత కొన్ని సంవత్సరాలుగా పైలాన్‌కు అధికారులు మరమత్తులు చేయకపోవడంతో శిథిలావస్థకు చేరుకుందన్నారు. పైలాన్‌కు మరమత్తులు చేపట్టాలని కోరుతూ ఖైరతాబాద్ జోన్ జోనల్ కమిషనర్‌కు వినతిపత్రం అందించడం జరిగిందన్నారు. విపతిపత్రం అందించిన వారిలో కార్వాన్ నియోజకవర్గ నాయకులు చంటిబాబు, అబ్దుల్ అహ్మద్, కిషన్, హబీబ్ సియాజ్‌లు ఉన్నారు.

## ప్రతి ఒక్కరూ ఓటు హక్కును నమోదు చేసుకోవాలి



కార్యక్రమంలో పాల్గొన్న బహదూర్‌పుర నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జీ పులిపాటి రాజేష్ కుమార్

చార్మినార్, జనవరి 20 ప్రభాతవార్త : పద్దెనిమిది సంవత్సరాలు వయస్సు నిండిన ప్రతీ ఒక్కరూ తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని బహదూర్‌పుర అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జీ పులిపాటి రాజేష్ కుమార్ అన్నారు. బహదూర్‌పుర అసెంబ్లీ నియోజకవర్గంలో పలు పోలింగ్ కేంద్రాలలో శనివారం ఏర్పాటు చేసిన ప్రత్యేక పోలింగ్ కేంద్రాలను ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 20,21 తేదీలో ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం జరుగుతుందని,18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులు తప్పకుండ తమ పేర్లను ఓటర్ లిస్ట్‌లో నమోదు చేసుకోవాలని కోరారు.ఓటర్ లిస్ట్‌లో తప్పుల సవరణ, మార్పులు,చేర్పులు ఉంటే సరి చేసుకోవచ్చునని ఆయన తెలియజేశారు.ఈ అవకా శాన్ని పాతబస్తీ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని రాజేష్ కుమార్ కోరారు.ఈ కార్యక్రమంలో ఎఐఆర్ఓ వికాస్,బిఎల్ఓ సూపర్ వైజర్ కలీముద్దీన్ పాల్గొన్నారు.

## కస్తూర్బాగాంధీ మహిళా కళాశాలకు న్యాక్ ఏ గ్రేడ్ : రాజశ్రీ

కంటోన్మెంట్,జనవరి 20 ప్రభాతవార్త: గ్రేటర్ హైదరాబాద్‌లోని వెస్ట్ మారేడ్‌పల్లిలో ప్రసిద్ధిగాంచిన మహిళా కళాశాలకు కస్తూర్బాగాంధీ డిగ్రీ, పిజి కళాశాలకు న్యాక్ ఏ + గ్రేడ్ రావడం అభినందనీయమని కళాశాల ప్రిన్సిపాల్ ఏ.రాజశ్రీ తెలిపారు. కళాశాలలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ప్రతి ఐదు సంవత్సరాలకు నేషనల్ అసెస్‌మెంట్ అండ్ అక్రిడేషన్ కౌన్సిల్ పర్ టీమ్ సభ్యులు జరిపే సర్వేలో తమ కళాశాలకు 2005,2012, 2017 సంవత్సరాల్లో ఏ గ్రేడ్ గుర్తింపు లభించగా, 2024లో జనవరి 10,11తేదీల్లో నిర్వహించిన సర్వేలో తమ కళాశాలకు ఏ + గ్రేడ్ గుర్తింపు దక్కడం అభినందనీయమన్నారు.



మహేంద్రహిల్స్ శ్రీ క్రిష్ణమఠంలో పూజలు చేస్తున్న జంపనప్రతాప్ తదితరులు

## క్రిష్ణమఠంలో ఘనంగా రామతారక నామ హోమం పూజలు

కంటోన్మెంట్,జనవరి 20 ప్రభాతవార్త: అయోధ్య రామ ప్రాణ ప్రతిష్టను పురస్కరించుకొని శనివారం మహేంద్ర హిల్స్‌లోని శ్రీ క్రిష్ణమఠంలో నిర్వహించిన పవమాన హోమం, రామతారక నామ హోమం,అక్షింతల వితరణ వేడుకలు,పూజా కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపనప్రతాప్, జె.రామక్రిష్ణలు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ క్రిష్ణ భక్తి పౌండేషన్ అధ్యక్షులు అనంత క్రిష్ణ,కార్యదర్శి శ్రీనివాస పాడితాయ, కోశాధికారి హరిశ్ కల్‌మాడీ, తవల సమాజ అధ్యక్షులు పిటీ.విక్రమ్, కార్యదర్శులు గణేష్ రావ్, పూజారి ఎన్.కె.రామమూర్తిల ఆధ్వర్యంలో హోమం పూజలు ఘనంగా జరిగాయి.

## బిసి ఉద్యోగుల సంఘం

### రాష్ట్ర ఉపాధ్యక్షులుగా వంశీధర్‌గౌడ్



వంశీధర్‌గౌడ్‌కు నియాకమపత్రం అందిస్తున్న చంద్రశేఖర్‌గౌడ్ తదితరులు

హైదరాబాద్, జనవరి 20,ప్రభాతవార్త: తెలంగాణ బిసి ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నీటిపారు దలశాఖలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా పనిచేస్తున్న కే.వంశీధర్‌గౌడ్ నియమితులయ్యారు. ఈమేరకు శనివారం జలసౌధలో జరిగిన కార్యక్రమంలో బిసి ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యం.చంద్రశేఖర్‌గౌడ్, మహిళా ఉద్యోగుల సంఘం అధ్యక్షులు డి.రమ వంశీధర్‌గౌడ్‌కు నియామకపత్రం అందజేశారు. ఈసందర్బంగా వంశీధర్‌గౌడ్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన ప్రతిఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు.రాష్ట్రంలోని బిసి ఉద్యోగుల అభివృద్ధికి తనవంతుగా కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో బిసి ఉద్యోగులసంఘం కార్యదర్శి నాయకోటి రవి, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## భాగ్యలక్ష్మీ మందిరంలో స్వచ్ఛ అభియాన్

చార్మినార్,జనవరి 20 ప్రభాతవార్త : అయోధ్యలో శ్రీ రామ మందిరం ప్రారంభోత్సవం సందర్భంగా దేవాలయాలు,పుణ్యక్షేత్రాలలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు స్వచ్ఛ అభియాన్ కార్యక్రమాలు జరుగుతున్నాయి.ఈ నేపథ్యంలోనే శనివారం కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి సతీమణి,ఏబిపి ఫౌండేషన్ చైర్మన్ కావ్యరెడ్డి చార్మినార్ శ్రీ భాగ్యలక్ష్మీ మందిరం ఆవరణను పరిశుభ్రం చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 500 సంవత్సరాలు తర్వాత ఈ నెల 22వ తేదీన అయోధ్యలో ప్రాణ ప్రతిష్ట జరుగుతున్నదని,ఎన్నో ఏళ్ల నుంచి ఎదురుచూస్తున్న మన కల నెరవేరుతున్నదని తెలిపారు.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు జనవరి నెల 14 నుంచి 22వ తేదీ వరకు దేశంలోని అన్ని దేవాయాల్లో స్వచ్ఛత కార్యక్రమాలు జరుగుతన్నాయని ఆమె తెలియజేశారు. అంతకు ముందు కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి సతీమణి,ఏబిపి ఫౌండేషన్ చైర్మన్ కావ్య రెడ్డి శనివారం చార్మినార్ శ్రీ భాగ్యలక్ష్మీ మందిరాన్ని సందర్శించారు. చార్మినార్ శ్రీ భాగ్యలక్ష్మీ అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.మందిరం ట్రస్టీ శశికళ ఆమెకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. భాగ్యలక్ష్మీ మందిరంలో జరిగిన స్వచ్ఛ అభియాన్ కార్య క్రమంలో బిజెపి అంబర్‌పేట్ జిల్లా అధ్యక్షులు గౌతమ్ పాతబస్తీ బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## రాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్టలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి : రామక్రిష్ణ



5వ వార్డు మహర్షి వాల్మీకి ఆలయంలో శుద్ధి చేస్తున్న బోర్డు సభ్యుడు రామక్రిష్ణ తదితరులు

కంటోన్మెంట్,జనవరి 20 ప్రభాతవార్త: ఈ నెల 22న అయోధ్యలో బలరాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ట జరిగే వేడుకలను ప్రతి ఒక్కరు తమ ఇండ్ల వద్ద ఘనంగా జరుపుకోవాలని కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ సభ్యుడు జె.రామక్రిష్ణ తెలిపారు. స్వచ్ఛ తీర్త్‌ను పురస్కరించుకొని శనివారం 5వ వార్డు వాల్మీకి నగర్‌లోని మహర్షి వాల్మీకి ఆలయంలో శుద్ధి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి సమాజ్ ప్రతినిధులు సతీష్, రన్‌వీర్, రాజు, వినోద్, అజయ్, మనోజ్, మహేశ్, రాజ్‌పాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఆయోధ్య రామ మందిర మహోత్సవంకు సహకరించండి

అల్వాల్, జనవరి 20 ప్రభాతవార్త: అయోధ్య రామమందిరం ప్రారంభోత్సవం సందర్భంగా ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా అన్ని వర్గాలు సహకరించాలని అల్వాల్ ఇన్‌స్పెక్టర్ రాహుల్ దేవ్ కోరారు. శనివారం పోలీసు స్టేషన్‌లో రామభక్తులుతో సిఐ సమావేశమై ఈ నెల 22వ తేదీన తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు.

## జెబిఎస్‌లో మహిళ అదృశ్యం



అదృశ్యమైన నర్సమ్మ (ఫైల్ ఫొటో )

కంటోన్మెంట్, జనవరి 20 ప్రభాతవార్త: బోరబండ ప్రాంతానికి చెందిన ఓ మహిళ అదృశ్యమైన సంఘటన మారేడ్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ తిమప్ప కథనం ప్రకారం బోర బండ ప్రాంతానికి చెందిన కె.నర్సమ్మ ఈ నెల 12వ తేదీన కరీంనగర్‌లోని ఇల్లంతకుంటకు వెళ్లింది. తిరిగి ఈ నెల 18న ఇల్లంత కుంట నుంచి సికింద్రాబాద్ జెబిఎస్‌కు చేరుకుంది. బస్ స్టేషన్ సమీపంలో ఉన్న సింహపురి రెస్టారెంట్‌లో భోజనం చేసిని ఆమె వెంట తెచ్చుకున్న బ్యాగ్‌ను రెస్టారెంట్‌లోనే వదిలేసి అదృశ్యమైంది. ఆమె వదిలి వెళ్లిన బ్యాగ్‌ను రెస్టారెంట్ నిర్వాహకులు తనిఖీ చేసి అందులో ఉన్న సెల్‌ఫోన్, ఆధార్ కార్డు సహాయంతో ఫోన్ చేయగా ఇంటికి రాలేదని తెలిపారు. కుమారుడు స్వామి రాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్.ఐ.లక్ష్మి నారాయణ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ కమిటీ రద్దు

### సహకార శాఖ అధికారులు డి.రమాదేవి, వెంకట్‌రెడ్డి



నోటీస్ జారీ చేసిన సహకారశాఖ అధికారులు డి.రమాదేవి, వెంకట్‌రెడ్డి

ముషీరాబాద్, జనవరి 20, ప్రభాతవార్త: సీఎం అభీష్టం మేరకు జేఎన్‌జే కమిటీని రద్దు చేసినట్లు సహకార శాఖ అధికారులు డి.రమాదేవి, వెంకట్‌రెడ్డిలు తెలిపారు. ఈమేరకు శనివారం వారు అడక్‌బోర్డు ఎన్నిక ఫిబ్రవరి 4న నిర్వహిస్తున్నట్లు నోటీసు జారీ చేశారు. ఈ సందర్భంగా రమాదేవి మాట్లాడుతూ ఫిబ్రవరి 4న జేఎన్‌జే సర్వసభ్య సమావేశం ఏర్పాటుచేస్తున్నామని, జేఎన్‌జే స్థలంలోనే ఈ సమావేశం జరుగుతుందని, ఆ సమావేశంలో అడక్‌బోర్డును ఏర్పాటుచేస్తామని వివరించారు. ఈ సమావేశానికి సహకార శాఖ సికింద్రాబాద్ డిప్యూటి రిజిస్ట్రార్ కన్వీనర్‌గా వ్యవహరిస్తారని, ఈబోర్డు జేఎన్‌జే మ్యాక్ హౌసింగ్ సొసైటీకి 5 డైరెక్టర్ పోస్టులకు ఎన్నికలు నిర్వహిస్తుందని తెలిపారు. జేఎన్‌జే స్వయం ప్రకటిత కమిటీని రద్దు చేసుకుని తన వద్దకు వస్తే పేట్‌బషీరాబాద్‌లోని 38 ఎకరాల భూమి స్వాధీనం చేస్తానని ముఖ్యమంత్రి పలు సందర్భాలలో బహిరంగంగా ప్రకటించారని గుర్తు చేశారు. టీం జేఎన్‌జే ఈ మేరకు పోరాటం చేసి విజయం సాధించిందని, టీం జేఎన్‌జే చేసిన పోరాటానికి అనుగుణంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవటం పట్ల ముఖ్యమంత్రికి జేఎన్‌జే కృతజ్ఞతలు తెలియచేసింది. స్వయం ప్రకటిత సొసైటీ మేనేజింగ్ కమిటీని రద్దు చేస్తూ నిర్ణయం తీసుకోవటం, కొత్తగా అడ్‌హక్‌బోర్డును ఎన్నికల ద్వారా ఎంపిక చేసుకోవాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకోవటం పట్ల జేఎన్‌జే వ్యవస్థాపక సభ్యులు పి.వి.రమణారావు తదితరులు హర్షం వ్యక్తం చేశారు. సభ్యులంతా ఫిబ్రవరి 4న జరిగే సర్వసభ్య సమావేశంలో తప్పనిసరిగా పాల్గొని బోర్డు ఎంపికకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## మహిళా బిల్లులో బిసిమహిళలకు సబ్‌కోటా కల్పించాలి

### బిసి సంక్షేమసంఘం జాతీయ అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్.కృష్ణయ్య,గుజ్జకృష్ణ

హైదరాబాద్, జనవరి 21,ప్రభాతవార్త: పార్లమెంట్‌లో పాసైన మహిళా బిల్లులో బిసి మహిళలకు సబ్ కోటా కల్పించాలని అప్పుడే బిసి మహిళలకు రాజ్యాధకారం దక్కుతుందని రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య అన్నారు. ఈమేరకు శనివారం బిసి మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు గుండ్రాతి శారదగౌడ్, జాతీయ కన్వీనర్ గుజ్జకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి కృష్ణయ్య ముఖ్యఅతిధిగా హాజరై ప్రసంగించారు. ఈసందర్బంగా కృష్ణయ్య మాట్లాడుతూ మమిళా బిల్లులో బిసి మహిళలకు ప్రాతినిథ్యం కల్పించకపోతే మహిళాబిల్లుకు సార్థకత లేదన్నారు. ఇప్పటికే మహిళా బిల్లు రాజ్యసభలో ఆమోదం పొందిందని లోక్ సభలో కూడా పెట్టిపూర్తిచేయాలని కోరారు. ఈకార్యక్రమంలో నాయకులు కోట్ల శ్రీనివాస్, జిల్లపల్లి అంజి, రేగుల మధుసూధన్, వేముల రామకృష్ణ, రాజ్‌కుమార్, అనంతయ్య, కరుణశ్రీ,వాణి తదితరులు పాల్గొన్నారు.

## 27, 28న ఇంటర్‌నేషనల్ అవార్డ్స్-2024 ప్రదానం

సైఫాబాద్, జనవరి 20 ప్రభాతవార్త: ఉమర్ అలిషా రూరల్ డవలఫ్‌మెంట్ ట్రస్ట్, జీవనది ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 27, 28 తేదీలలో సింగపూర్, మలేషియా దేశాలలో 12 మంది ప్రముఖులు 'ఇంటర్‌నేషనల్ అవార్డ్సు-2024' పేరిట పుష్కర అవార్డులను ప్రదానం చేస్తున్నామని ఆ సంస్థల ప్రతినిధులు పి.ఉషారాణి, ఐ.లక్ష్మీదుర్గా తెలిపారు. జీవనదుల అభివృద్ధి, ప్లాస్టిక్ నియంత్రణ కోసం కృషి చేస్తున్న ప్రముఖులకు, వివిధ రంగాలలో సేవలు అందించిన మేధావులకు ఈ అవార్డులను ప్రదానం చేసి ఘనంగా సత్కరిస్తున్నామని శనివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా తెలుగు అసోసియేషన్ ఆఫ్ మలేషియా అడ్వయిజర్ డా.అచ్చయ్యకుమార్‌రావు పాల్గొంటారని తెలిపారు.

## శ్రీరాముని ప్రాణ ప్రతిష్ట భక్తి భావంతో జరుపుకోండి

సైఫాబాద్, జనవరి 20 ప్రభాతవార్త: ఐదు శతాబ్ధాల పోరాటాల ఫలితంగా ఈ నెల 22న అయోధ్యలో రామాలయం ప్రారంభోత్సవం ప్రాణ ప్రతిష్టను పురస్కరించుకుని ప్రజలంతా భక్తి భావంతో ఆ కార్యక్రమాన్ని తిలకించాలని లోక్‌దళ్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు పి.వెంకటరాజేశ్వర్‌రావు విజ్ఞప్తి చేశారు. హిందువులందరూ ప్రతి ఇంట దీపారాధన చేసి, అక్షింతలు చల్లుకుని రామనామం జపం చేయాలని కోరారు. శ్రీరామచంద్ర ప్రభు పాలన లోక కళ్యాణమని, ఆయన చరిత్ర చాలా గోప్పదని, నేటి యువతకు ఆయన జీవితం ఆదర్శం కావాలని సూచించారు. రామ రాజ్యం కొనసాగాలని ఆయన అకాంక్షించారు. రాముడిపై రాజకీయాలు చేయరాదని, హిందూవుల మనోభావాలు దెబ్బతీసే చర్యలకు ఎవరు పాల్పడరాదని హెచ్చరించారు. ప్రాణ ప్రతిష్ట సందర్భంగా 22న లోక్‌దళ్ పార్టీ కార్యాలయంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు.

## చేనేతను ప్రతిఒక్కరూ ఆదరించాలి : నటి భవశ్రీ

హైదరాబాద్, జనవరి 20,ప్రభాతవార్త: గ్రామీణ హస్తకళా వికాస్ సమితి నేతృత్వంలో బంజారాహిల్స్ రోడ్‌నంబర్ 12లోని కళింగ కల్చరర్ హాల్‌లో ఏర్పాటైన జాతీయ పట్టు వస్త్రాప్రదర్శన టాలీవుడ్ వర్ధమాననటి భవ్యశ్రీ ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ భారతీయ సంస్కృతిలో సిల్క్, హ్యాండ్‌లూమ్ వస్త్రో ఉత్పత్తులకు ఎంతో ప్రత్యేకత ఉందని, నేటికి వాటిపై వన్నె తగ్గలేదన్నారు. నేటి తరం యువతలో కూడా హ్యాండ్‌లూమ్ ఉత్పత్తులను ఎంతో ఆదరిస్తున్నారని అన్నారు. చేనేత కళకారులు శ్రమతో రూపొందించిన హ్యాండ్‌లూమ్ వస్త్ర ఉత్పత్తులను ప్రతి ఒక్కరూ ఆదరిస్తూ వినియోగించాలని అప్పుడే వారి కష్టానికి తగ్గఫలితం తమ వంతుగా ఇవ్వగలమన్నారు. నిర్వాహాకులు తిరుపతి మాట్లాడుతూ ఈనెల 28వ తేదీ వరకు కొనసాగుతున్న ప్రదర్శనలో దేశంలోని 14నగరాల నుంచి చేనేత కళాకారులు, చేతి పని బృందాలు తమ సిల్క్‌హ్యాండ్‌లూమ్ చీరలు, డ్రెస్‌మెటీరియల్ వంటి 50వేల రకాల ఉత్పత్తులను అందుబాటులో ఉంచారని పేర్కొన్నారు.

## రోగులకు వైద్య సేవలు అందించేందుకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలి

### మల్క కొమురయ్య

కంటోన్మెంట్,జనవరి 20 ప్రభాతవార్త: పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు స్వచ్ఛంద సంస్థలు,డాక్టర్లు ముందుకు రావాలని పల్లవి పౌండేషన్ చైర్మన్ మల్క కొమురయ్య తెలిపారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడి పిలుపు మేరకు ఆయుష్మాన్ భారత్‌లో భాగంగా శనివారం లోతుకుంట ప్రగతి నగర్‌లో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. వైద్య పరీక్షలు చేయించుకున్న రోగులకు ఉచితంగా మంధులు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు నర్సింగ్ రావ్, సౌజన్య, ప్రససాద్ ఆసుపత్రి బృందం రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు.



మణికొండ ప్రాథమిక పాఠశాలలో స్కూల్ మేనేజ్మ్(ఎస్ఎంసి) నూతన కమిటీ ఎంపికలో పెద్ద సంఖ్యలో పాల్గొనాలని విద్యార్థుల తల్లిదండ్రులకు సూచిస్తున్న మున్సిపల్ బిఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ కొండకళ్ల రామకృష్ణారెడ్డి

## రజకుల సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది: కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి



పవర్ బోర్‌ను ప్రారంభిస్తున్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, ఎంపీ లక్ష్మణ్

ధర్నాచౌక్ జనవరి 20 ప్రభాతవార్త: రజకుల సంక్షేమానికి కేంద్రప్రభుత్వం కట్టుబడి ఉందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. శనివారం ఆయన ఎంపీ డాక్టర్ లక్ష్మణ్‌తో కలసి కవాడిగూడ డివిజన్‌లోని మోతీలాల్ నగర్ మరియు దోబీఘాట్‌ల వద్ద ఏర్పాటుచేసిన పవర్‌బోర్‌లను ప్రారంభించారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ రజకుల అభివృద్ధి, సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం విశ్వకర్మయోజన పథకం క్రింద రుణాలు అందచేయటానికి కృషి చేస్తోందని తెలిపారు. కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాలు చేతి వృత్తులపై ఆధారపడి జీవిస్తున్న వారి సంక్షేమానికి అహర్నిశలు కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పోరేటర్ రచనశ్రీ, రజక అభివృద్ధి సంస్థ చైర్మన్ బొమ్మరాజు కృష్ణమూర్తి, వైస్‌చైర్మన్ ఎం.నర్సింహ, రజక గ్రేటర్ హైదరాబాద్ ప్రధానకార్యదర్శులు చంద్రమోహన్, పి.కృష్ణ, నాయకులు రాజేష్, ఏ.అశోక్, బుద్ధపూర్ణిమ దోబీఘాట్ అధనయక్షులు కే.రమేష్, ప్రధాన కార్యదర్శి పి.సత్యనారాయణ, బీజేపీ నేతలు జి.వెంకటేష్, రమేష్‌రాం, డివిజన్ అధ్యక్షకార్యదర్శులు మహేందర్‌బాబు, వి.ప్రభాకర్‌గంగపుత్ర, కేశవరాజు, బీజేవైఎం నాయకులు సలంద్రి శ్రీనివాసయాదవ్, పరిమళకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 22న, అయోధ్య శ్రీరామ విగ్రహ ప్రతిష్టాపన

**కోట్‌పల్లి, జనవరి 20, ప్రభాతవార్త;** ఈనెల 22,న అయోధ్యలో శ్రీరామ విగ్రహ ప్రతిష్టాపన సందర్బంగా కోట్‌పల్లి మండల కేంద్రంలో వ్యాపార వాణిజ్య, సంస్థల సంఘాల సమిష్టి నిర్ణయంతో స్వచ్ఛందంగా బంద్ ఉంటుందని హిందూ ఉత్సవ కమిటీ పెద్దలు పతాంగె పాండు తెలిపారు. మండల కేంద్రంలో జరిగే ఉత్సవాల్లో పా ల్గొనడం జరుగుతుందన్నారు. మండల పరిసార ప్రాంతాల ప్రజలు గమనించి సహకరించాలన్నారు. 22,న జరిగే అన్న ప్రసాద విదరణ మరియు శ్రీరాముల వారి శోభయాత్రలో మండల ప్రజలందరూ పెద్ద ఎత్తున్న పాల్గోన్నాలని అయన పేర్కోన్నారు.

## 18ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరు నమోదు చేసుకోవాలి : తహశీల్దార్ ఆశాజ్యోతి



బార్వాద్ గ్రామంలో పంచాయతీ కార్యాలయంలో సమావేశంలో మాట్లాడుతున్న తహశీల్దార్ ఆశాజ్యోతి

**కోట్‌పల్లి, జనవరి 20, ప్రభాతవార్త; 18,** సంవత్సరాలు నిండిన యువతి, యువకులు ప్రతి ఒక్కరు ఓటరు నమోదు చేసుకోవాలని తహశీల్దార్ ఆశాజ్యోతి అన్నారు. శనివారం నాడు కోట్‌పల్లి మండల పరిధిలోని బార్వాద్ గ్రామంలో పంచాయతీ కార్యాలయంలో గ్రామ సర్పంచు వెంకటేష్‌యాదవ్ ఆధ్వర్యంలో అమె ప్రత్యేక క్యాంపెనింగ్ నిర్వహించి అమె మాట్లాడారు. 20,21, తేదిలలో మండలంలోని అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద ప్రత్యేక క్యాంపెనింగ్ చేయడం జరుగుతుందన్నారు. ఇట్టి అవకాశాన్ని 18, సంవత్సరాలు పూర్తి చేసుకున్న యువతీ, యువకులు సద్వినియోగం చేసుకోని ఓటు నమోదు చేసుకోవాలన్నారు. అయా గ్రామాలల్లో సంబంధిత బూత్‌లెవెల్ అధికారి వద్ద ఓటరు నమోదులో రాజకీయ నాయకులు కూడా సహకారిం చాలన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు విలువ చాలా విలువైనదని ఓటుతో తమకు కావలిసిన ప్రజా ప్రతినిధిని ఎన్నుకునే అవకాశం రాజ్యాంగం కల్పించిందని అందుకని ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకునేందుకు 18, సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటుకు నమోదు చేసుకోవాలని అమె పేర్కోన్నారు, ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచు వెంకటేష్‌యాదవ్, పంచాయతీ కార్యదర్శి, మసీద్దోన్, అంగాన్‌వాడీ కార్యకర్త మాణేమ్మ, వార్డు సభ్యులు నాగిరెడ్డి, యువకులు హరిశ్వర్‌రెడ్డి, అశ్వీన్‌రెడ్డి, గ్రామ పెద్దలు తదితరులు పాల్గోన్నారు,

## ఎస్ఎంసి ఎన్నికల విధానాలపై సమావేశం



బార్వాద్‌లో ప్రాథమిక పాఠశాలలో ఎస్ఎంసి ఎన్నికలపై విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడుతున్న గ్రామ సర్పంచు వెంకటేష్‌యాదవ్,

**కోట్‌పల్లి, జనవరి 20, ప్రభాతవార్త;** కోట్‌పల్లి మండల పరిధిలోని బార్వాద్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో ఎస్ఎంసి ఎన్నికల విధానాలపై విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశంలో గ్రామ సర్పంచు వెంకటేష్‌యాదవ్ పాల్గోని అయన మాట్లాడారు. ప్రతి తరగతి నుంచి ముగ్గురు చోప్పున ఎన్నుకోవడం జరుగుతుందన్నారు. అందులో నుంచి చైర్మన్, వైస్ చైర్మన్‌లును ఎన్నుకోవడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక విద్యార్థుల తల్లిదండ్రుల జాబితా నోటిసు బోర్డులో ప్రదర్శించడం జరుగుతుందని అదే విధంగా 22,23,న తల్లిదండ్రుల జాబితాపై అభ్యంతరాలు స్వీకరించి ఏమైన ఉంటే పరిష్కరిస్తారన్నారు. 24, నాడు బుధవారం నాడు ఎస్ఎంసి సభ్యుల ఎన్నికల కొరకు తల్లిదండ్రుల తుది జాబితా ఖరారు చేసి అట్టి జాబితాను పాఠశాలలో నోటిసు బోర్డులో ప్రదర్శిస్తారన్నారు. 29, నాడు ఉదయం, 7, గంటల నుంచి మధ్యాహ్నం 1, గంటల వరకు ఎస్ఎంసి ఎన్నికల సభ్యుల ఎన్నిక నిర్వహిస్తారని అయన పేర్కోన్నారు, పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గోన్నారు.

## 23న జాతీయ బాదం దినోత్సవం

బాదంపప్పుతో తమ రోజును ప్రారంభించే దీర్ఘకాలిక సంప్రదాయం భారతదేశంలో ఉంది. మన తల్లులు మరియు అమ్మమ్మలు మన రోజువారీ ఆహారంలో బాదంను చేర్చడం యొక్క ప్రాముఖ్యతపై నొక్కిచెప్పారు. బాదములో విటమిన్ ఇ, మెగ్నీషయం, జింక్, ఐరన్ కాల్షియం మరియు ప్రోటీన్ వంటి 15 ముఖ్యమైన షోషకాలు ఉన్నాయి. ఇవి సంపూర్ణ ఆరోగ్యం నిర్వహించడానికి కీలకమైనవి. బాదం పప్పు తీసుకోవడం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పడానికి ప్రతి సంవత్సరం జనవరి 23న జాతీయబాదం దినోత్సవంగా జరుపుకుంటారు.

## ఆలయ నిర్మాణంతో హిందువుల కోరిక నెరవేరింది

### రామాలయం ప్రధాన అర్చకులు శ్రీనివాసాచారి

**షాబాద్, జనవరి 20, ప్రభాతవార్త :** శ్రీరామ చంద్రుడి జన్మభూమి అయోధ్యలో భవ్యరామమందిర నిర్మాణంతో దేశ ప్రజల చిరకాల కోరిక నెరవేరిందని రామాలయం ప్రధాన అర్చకులు శ్రీనివాసాచారి అన్నారు. దేవాలయంలో శనివారం ప్రత్యేక పూజలు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ....అయోధ్యలో శ్రీరాముని విగ్రహ ప్రతిష్టాపన చారిత్రాత్మక ఘటమని, దాన్ని వీక్షించేందుకు దేశ విదేశాల ప్రజలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారన్నారు. ఈనెల 22న సోమవారం అయోధ్యలోని రామ మందిరంలో శ్రీరాముని విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవాన్ని ప్రతి ఒక్కరు పండుగగా జరుపుకోవాలని సూ చించారు. సోమవారం ఉదయం 9గంటలకు షాబాద్‌లోని రామా లయం నుండి మల్కబావి వద్ద గల శ్రీఆంజనేయస్వామి దేవాలయం వరకు శోభయాత్ర ఉంటుందని కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

## దైవ భక్తితో దేశ భక్తి : సర్పంచ్ భూపాలచారి

**జిల్లెడు చౌదరిగూడ, జనవరి 20,(ప్రభాతవార్త):** దైవ భక్తి కలిగివున్న వారు దేశ భక్తి కలిగివుంటారని జిల్లెడు చౌదరిగూడ మండలంలోని పెద్ద ఎల్కిచర్ల సర్పంచ్ కమ్మరి భూపాలచారి అన్నారు. ఈ నెల 22న అయోద్య శ్రీరాములవారి దేవాలయ ప్రారంబోత్సవం సందర్భంగా దేశంలోని దేవాలయాలన్ని శుద్ది చేసుకోవాలని ప్రధాని నరేంద్ర మోది ఇచ్చిన పిలుపు మేరకు శనివారం గ్రామంలోని శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంను శుద్ధి చేసే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా దేవాలయాన్ని మొత్తం శుద్ది చేసి నీటితో కడిగి శుబ్రం చేసి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు రావుల వెంకటయ్య, బాల్‌రాజు. కుమార్, సాయి, నవీన్, రఘు, విజయ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# సర్పంచ్‌లకు రావలసి బకాయిలు అందేలా చూస్తాం

## పంచాయతీ పాలకవర్గాల పదవీకాలం ముగిసినా ప్రజలకోసం సేవ చేయాలి : ఎమ్మెల్యే సబితారెడ్డి





కందుకూరు మండల సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితారెడ్డి, హాజరైన ప్రజాప్రతినిధులు, అధికారులు

**కందుకూరు, జనవరి 20, ప్రభాతవార్త:** గ్రామ పంచాయతీలకు రావలసిన బకాయిలను అందేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని పంచాయతీల పాలక వర్గాల పదవీకాలం ముగియనున్నా నేటి ప్రజా ప్రతినిదులు తమ అనుభవాలను గ్రామాల అభివృద్ధికి ఉపయోగించాలని మాజీ మంత్రి మహేశ్వరం శాసనసభ్యులు పి సబితా ఇంద్రారెడ్డి పేర్కోన్నారు. శనివారం కందుకూరు మండల సర్వసభ్య సమావేశం మండల అధ్యక్షురాలు మంద జ్యోతి పాండు అధ్యక్షతన మండల సమావేశ ప్రాంగణంలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అథిదిగా హాజరైన సబితారెడ్డి సమావేశంలో సభ్యులు అడిగిన పలు ప్రశ్నలకు అధికారులచేత సమాదానాలు ఇప్పించడంతో పాటు అయా అంశాలపైన తాను స్పందించారు. నేటి పంచాయతీ పాలకవర్గాల పనితీరు అమోఘమని ఈ పర్యాయం ఎన్నికైన ప్రజాప్రతినిదులంతా యువతఅని గ్రామాల అభివృద్ధిలోను కరోన కష్టకాలంలోను వారు చూపిన చొరవ మరువలేనిదన్నారు. అంతకు ముందు అంశాల వారిగా జరిగిన పద్దులపైన సభ్యులు అడిగిన ప్రశ్నలపై సప్పందిస్తు మండలంలోని ప్రభుత్వ, అసైన్ భూములలో అక్రమ మట్టి తవ్వకాలను, మట్టి రవాణాను అరికట్టాలని అక్రమార్కులపై అవుసరమైతే క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఎవ్వరి సిఫార్సులు పరిగనలోకి తీసుకోకుండా నిబందనలమేరకు అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. వ్యవసాయ అనుబంద పరిశ్రమలకు ఉచిత విద్యుత్ అందించేలా ప్రభుత్వం చూడాలని గ్రామాలలో పాడిరైతులు ఉపయోగించే శాప్ కట్టర్ లకు మీటర్‌లు బిగంచాలని చూడడం బాదాకరమని రెక్కాడితే డోక్కాడని రైతన్నకు ఇది గుడిబండగా మారనున్నదని గడికోత యంత్రాలు ఉపయోగించే రైతులపై విజిలెన్ దాడులను నిలిపివేయాని యదావిదిగా కొనసాగేలా చూడాలని సభ్యులు డిమాండ్ చేశారు. ఈ సందర్బంగా విద్యుత్ ఎఇఇ రమేష్ స్పందిస్తు రైతులు మీటర్‌డిడి కింద రూ 7.500 డిడి చెల్లించవచ్చని అదనంగా ఎవ్వరూ చెల్లించరాదని సూచించారు. మండలంలోని చెర్వుల, కుంటల కట్టలపై పెరిగిన చెట్లను తొలగించాలని కట్టల పటిష్టతను కాపాడాలని సూచించారు. ఫార్మా పరిదిలోకి వచ్చే గ్రామాలకు ప్రత్యేక పోలీస్టేషన్ ఏర్పాటు చేస్తు అపోలీస్టేషన్‌ను అన్ని గ్రామాలకు అనుకూలంగా ఏర్పాటు చేయుండా మారుమూలగా ఉన్న మేడిపల్లిలో ఏర్పాటు చేయడం వలన మరోవైపు ఉన్న గ్రామాల ప్రజలు ఇబ్బందిగా మారిందని ముచ్చర్ల, సాయిరెడ్డిగూడ, మీర్ఖాన్‌పేట తదితర గ్రామాల ప్రజలు సుమారు మూడు పోలీస్టేషన్ పరిదులను దాటివెల్లవలసి వస్తుందని ఉదయం వెలితేగాని సాయంత్రం రాలేక పోతున్నారని కవాణా సౌకర్యాలు తేక ఇబ్బందలు పడవలసి వస్తుందని ముచ్చర్ల, మీర్ఖాన్‌పేట గ్రామాల ఎమపిటిసి లు మల్లేష్, కాకి రాములు సభదృష్టికి తేగా అధికారులతో మాట్లాడి ప్రజలకు సౌకర్యవంతంగా ఉండేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎంఎల్ఎ సబితారెడ్డి హామీఇచ్చారు. మీర్ఖాన్‌పేట, కందుకూరు రోడ్డు నిర్మానం జరుగుతుండగా రోడ్డుపైన విద్యుత్ స్తంబాలు రోడ్డు నిర్మానానికి ప్రతిబందకంగా మారాయని రోడ్డుపైన ఉన్న స్తంబాల వలన ప్రమాదాలు జరుగుతున్నాయని పలువురు వాహనదారులు స్పంబాలను గుద్దుకుని మరనించారని సభ్యులు వాపోయారు. ఈ విషయంలో అయా శాఖలు అర్‌అండ్‌బి మరియు టిఎస్ఐఐసి శాఖలు చొరవచూపి తక్షనం పరిష్కారం చేయాలని సబితారెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి జ్యోతి తోపాటు జెడ్పిటిసి జంగారెడ్డి, వైస్‌ఎంపిపి జి శమంతప్రభాకర్‌రెడ్డి, ఎఎంసి చేర్మెన్ సురేందర్‌రెడ్డి, పిఎసిఎస్ చేర్మెన్ చంద్రశేఖర్, తహసీల్దార్ గోపాల్, ఎంపిడిఓ వెంకట్‌రాములు, డిఇఇలు జగన్‌మొహన్‌రెడ్డి, కెవిఎన్‌రెడ్డి, తో పాటు అయా శాఖల అధికారులు, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, పాల్గొన్నారు.



ఆమనగల్లులో అయోధ్య రామమందిర అక్షింతలను పంపిణీ చేస్తున్న కౌన్సిలర్ విజయ్‌కృష్ణ

## అంతా రామమయం...

**ఆమనగల్లు, జనవరి20, ప్రభాతవార్త:** అయోధ్య రామజన్మ భూమి క్షేత్ర ట్రస్టు ఆధ్వర్యంలో గడప గడపకు అంక్షితల పంపిణి కార్యక్రమం భక్తిశ్రద్దల మధ్య కన్నుల పండువగా కొనసాగుతుంది. మహిళా భక్తులు మంగళహా రతులు పట్టి హిందూ సంప్రదాయబద్ధంగా అక్షింతలకు స్వాగతం పలికి వాటిని స్వీకరించారు. అక్షింతల పంపిణి కార్యక్రమంలో కౌన్సిలర్ తల్లోజు విజయ్‌కృష్ణ పాల్గొన్నారు. భజనలు, కీర్తినలు ఆలకించి అక్షింతలు పంపిణి చేశారు. అక్షింతల పంపిణి కార్యక్రమంతో ఆప్రాంతమంతా రామనామ స్మరణ మా రుమ్రోగిపోయింది. అయోధ్య నగరంలోని రామమందిరంలో జనవరి 22న జరిగే రామ్‌లల్లా ప్రాణప్రతిష్టతను కౌన్సిలర్ విజయ్‌కృష్ణ వివరించి ఆరోజున అవలంభించవలసిన విషయాలను తెలియపరిచారు. ప్రాణప్రతిష్ట సందర్బంగా భక్తులు 5జ్యోతులను వెలిగించాలని విజయ్‌కృష్ణ వివరించారు. పెరికేటి యాదయ్య, నాగిళ్ళ యాదయ్య, నాగిళ్ళ వెంకటేశ్ తదితరులు ఉన్నారు.

## మంత్రి దామోదరం సందడి



ఆమనగల్లులో మంత్రికి స్వాగతం పలుకుతున్న కాంగ్రేస్‌పార్టీ నాయకులు

**ఆమనగల్లు, జనవరి20, ప్రభాతవార్త:** రాష్ట్ర ఆరోగ్యశాఖమంత్రి దామోదరం రాజనర్సింహ్మా శనివారం ఆమనగల్లులో సందడి చేశారు. వేరే ప్రాంతానికి వెళుతుండగా మార్గమధ్యలో ఉన్న ఆమనగల్లులో పార్టీ శ్రేణులను కలుసుకున్నారు. మంత్రి రాక విషయం తెలుసుకున్న కాంగ్రేస్‌పార్టీ శ్రేణులు పట్టణ శివారులోని ఫుడ్‌ల్యాండ్ రెస్టారెంట్ వద్ద మంత్రికి స్వాగతం పలికేందుకు గుమ్మిగూడారు. విషయం తెలుసుకున్న మంత్రి దామోదరం అక్కడ కాసేపు ఆగారు. ఈమేరకు పలువురు కాంగ్రేస్ పార్టీ నాయకులు మంత్రికి శాలువాలు కప్పి స్వాగతించారు. మంత్రిని కలిసిన వారిలో

## 18 ఏళ్ళు నిండిన ప్రతి ఒక్కరూ ఓటుహక్కుకు అర్హులు

**ఆమనగల్లు, జనవరి20, ప్రభాతవార్త:** భారత రాజ్యాంగం ప్రకారం 18ఏళ్ళు నిండిన ప్రతిఒక్కరూ కొత్తగా ఓటుహక్కు కొరకు దరఖాస్తు చేసుకోవాలని కాంగ్రేస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు వస్పుల శ్రీశైలం కోరారు. ప్రజాస్వామ్యంలో ఓటుహక్కు వజ్రా యుధంలాంటిదని, ఓటుహక్కుపై సమాజంలో మరింత అవగాహన కల్పిం చవలసిన బాధ్యత ప్రభుత్వం, స్వచ్ఛంధ సంస్థలపై ఉందని ఆయన తన అభిప్రాయాలను వ్యక్తం చేశారు. వస్పుల శ్రీశైలం ఆధ్వర్యంలో 183వ బూత్ కమిటీ ఆధ్వర్యంలో 18ఏళ్ళు నిండిన వారికి శనివారం ఓటుహక్కు దరఖా స్తులను చేయించారు. ఆమనగల్లు పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో బీఎల్ఓ స్వప్న పర్యవేక్షణలో పలువురికి కొత్తగా దరఖాస్తు చేయించారు. అర్హులందరూ ఓటుహక్కును పొంది ప్రజాస్వామ్య విలువలను కాపాడాలని శ్రీశైలం కోరారు.



దరఖాస్తు పత్రాన్ని అందుకుంటున్న శ్రీశైలం

## బడీడు పిల్లలను తప్పనిసరిగా పాఠశాలల్లో చేర్పించాలి

**షాబాద్, జనవరి 20, ప్రభాతవార్త :** బడీడు పిల్లలను తప్పనిసరిగా పాఠశాలల్లో చేర్పించాలని ఎస్సై రాజేందర్ అన్నారు. శనివారం మండల పరిధిలోని పారిశ్రామిక వాడ కుందన్ టెక్స్‌టైల్స్ కంపెనీ ఇతర రాష్ట్రాల కూలీల పిల్లలు 17మందిని చందన్‌వెల్లి ప్రభుత్వ పాఠశాలలో చేర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... నిరక్షరాస్యత నిర్మూలన, విద్యాభివృద్ది జరగాలంటే పిల్ల లను బడిలో చేర్పిస్తేనే వారికి మంచి భవిష్యత్తును చూపిన వారమవుతామన్నారు. బడీడు పిల్లలందరిని బడిలో చేర్పించి, భావి పౌరులుగా తీర్చిదిద్దలని తల్లిదండ్రులకు సూచించారు. విద్యార్థులందరిని పాఠశాలకు పంపె బాధ్యత తల్లిదండ్రులపైన ఉందన్నారు. విద్యార్థులు చదువుకోవడంతో ఆర్థికంగా ఎదుగుతారని, బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు యువకులు, గ్రామస్థులు నడుంబిగించాలన్నారు. దేశ భవిష్యత్తు, సమాజ భవిష్యత్తు విద్యార్థుల చేతిలో ఉంటుందని, సమాజంలో చదువు ఎంతో ఉపయోగపడుతుందని ప్రతి ఒక్కరు చదువుకోవాలని సూచించారు. డీసీపీయూ సంజీవ, విద్యాశాఖ సీఆర్పీ యాదయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాహేలీల ఉన్నారు.



ప్రభుత్వ పాఠశాలలో చేర్పిస్తున్న ఎస్సై రాజేందర్

## దివ్యాంగులకు అండగా నిలబడాలి

**ఆమనగల్లు, జనవరి18, ప్రభాతవార్త:** అంగవైకల్యం కారాదు ఎవ్వరికీ శాపం అన్నారు శెట్టిపల్లి గ్రామ సర్పంచ్ ఎగిరిశెట్టి గోదాదేవిసత్యం. దివ్యాంగుల సంక్షేమాభివృద్ది కోసం ప్రభుత్వ, ప్రైవేటు రంగాలు ప్రత్యేక తోడ్పాటునందించాలని ఆయన కోరారు. ఆమ నగల్లు మండలం శెట్టిపల్లి గ్రామంలో శనివారం సెర్వ్ (ఎస్ఈఆర్‌విహెచ్) దివ్యాంగుల సంస్థ సేవా కార్యక్రమాలు చేపట్టింది. దివ్యాంగులకు ఉచితంగా బస్‌పాసులు, దుప్పట్లు, కుట్టుమిషన్‌మోటర్లు, దివ్యాంగుల విద్యార్థులకు నోటుపుస్తకాలను పంపిణి చేశా రు. కార్యక్రమానికి గ్రామసర్పంచ్ ఎగిరిశెట్టి గోదాదేవిసత్యం హాజరై పంపిణి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా సత్యం సెర్వ్ సేవలను కొనియాడారు. దివ్యాంగులకు అండగా నిలబడవలసిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందన్నారు. అంగవైకల్యం కారాదు జీవితానికి శాపమన్నారు. ఆత్మవిశ్వాసం ముందు అంగవైకల్యం తలవంచుతుందని, ప్రపంచంలో చాలా రంగాలలో ఇది రుజువైందని చెప్పారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ టి. వెంకటయ్య, గ్రామ దివ్యాంగుల సంఘం ప్రతినిధులు శెట్టిపల్లి రాంచంద్రయ్య, సెర్వ్ సిబిఆర్ దివ్యాంగుల సంస్థ డైరెక్టర్ అనిల్‌కుమార్, సొసైటీ ప్రెసిడెంట్ మీనాక్షి, సిబ్బంది శ్రీనివాస్, ధనలక్ష్మి, సురేష్, ప్రమీళ ఉన్నారు.



సేవాకార్యక్రమాలను ప్రారంభిస్తున్న ఎగిరిశెట్టి సత్యం

## జహంగీర్ పీర్ దర్గాలో సీఎం సోదరుడు ప్రార్థనలు

### ఘనస్వాగతం పలికిన షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



జహంగీర్‌పీర్ బాబాలకు దట్టీలు తీసుకెళ్తున్న కొండల్‌రెడ్డి, ఎమ్మెల్యే

**కొత్తూర్, జనవరి 20, ప్రభాతవార్త :** జహంగీర్‌పీర్ దర్గాను రాష్ట్ర సీఎం సోదరుడు కొండల్‌రెడ్డి దర్శించుకున్నారు. కొత్తూర్ మండలంలోని ఇన్ముల్‌నర్వ గ్రామం జేపీ దర్గా మతాలకతీతంగా ప్రసిద్ది చెందిన హజరత్ జహంగీర్ పీర్ దర్గాలో ఉర్సు ఉత్సాహాలు ప్రారంభమయ్యాయి. శనివారం 3వ రోజు చివరి రోజు కావడంతో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సోదరుడు కొండల్‌రెడ్డి హజరత్ జహంగీర్‌పీర్ దర్గాను దర్శించుకున్నారు. జేపీ దర్గా ఉర్సు ఉత్సవాల సందర్భంగా అభిమానులు చేసిన న్యాజ్ ఫాతిహా కార్యక్రమాలకు ఆయన ప్రత్యేకంగా హాజరై జేపీ దర్గాలో ప్రార్థనలు జరిపారు. ఈకార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి, శ్యాసుందర్‌రెడ్డి, జడ్పీటీసీ తాండ్ర విశాలశ్రావణ్‌రెడ్డి, మాజీ ఎంపీపీ శివశంకర్‌గౌడ్, కాశీనాథ్‌రెడ్డి, రఘు, జమ్రుత్‌ఖాన్, ఎంపీటీసీ భార్గవ్‌కుమార్‌రెడ్డి, పార్టీ కార్యకర్తలు, అభిమానులు తదితరులు ఉన్నారు.

## ఓటు హక్కు మన ప్రాథమిక హక్కు : ఆర్‌డిఓ శ్రీనివాస్‌రావు



ఓటరు నమోదు ప్రక్రియను పరిశీలిస్తున్న ఆర్‌డిఓ

**పెద్దేముల్, జనవరి 20, ప్రభాతవార్త:** ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు మన ప్రాథమిక హక్కు అని తాండూరు ఆర్‌డిఓ శ్రీనివాస్‌రావు అన్నారు. శనివారం పెద్దేముల్ మండల కేంద్రంలోని 25,26,27,28,29 పోలింగ్ కేంద్రాలలో ఏర్పాటు చేసిన ఓటు హక్కు నమోదు శిబిరాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి, ఓటరు నమోదు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్‌డిఓ శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ ఓటు హక్కు అనేది భారత రాజ్యాంగం కల్పించిన హక్కు అని, ప్రతి ఒక్కరు తమ ఓటుహక్కును నిర్భయంగా వినియోగించుకోవాలని అన్నారు. ప్రజాస్వామ్య భవిషత్తు యువత చేతుల్లోనే ఉందని, అందుకు 18 సంవత్సరాలు నిండిన ప్రతిఒక్కరు ఓటు హక్కు నమోదు చేసుకోవాలని సూచించారు. ప్రపంచ స్థితిగతులను మార్చే శక్తి ఓటుకు ఉందని అన్నారు. ఒక వ్యవస్థకు ప్రజాప్రతినిధి ఎంత అవసరమో, దానిని నిర్ణయించేది ఓటేనని అన్నారు. తహసిల్దార్ కిషన్, ఆర్ఐ రాజురెడ్డి, పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు.

## అక్రమ రేషన్‌బియ్యం పట్టివేత

**దౌల్తాబాద్, జనవరి 20, ప్రభాతవార్త:** వికరాబాద్ జిల్లా ఎస్పీ ఎన్.కోటిరెడ్డి ఆదేశాల మేరకు జిల్లా టాస్క్ ఫోర్స్ ఇంచార్జ్ ఎస్సై ప్రశాంత్ వర్ధన్, కొడంగల్ దౌల్తాబాద్ పోలీ సులు కలిసి దౌల్తాబాద్ మండలంలోని అంత్వార్ గ్రామంలో 38 క్వింటాల్లు, గుండాల్ గ్రామంలో 12 క్వింటాల్లు, కొడంగల్ మండలంలోని కస్తూర్‌పల్లి గ్రామ శివారులో ప్రభుత్వ రేషన్ బియ్యం అక్రమంగా నిల్వ ఉన్నాయని పక్క సమాచారంతో దాడులు నిర్వ హించగా మూడు చోట్ల సుమారు 108 క్వింటాల్ల అక్రమ రేషన్‌బియ్యం స్వాధీనం చేసు కొని సివిల్ సప్లై డిప్యూటీ తహసీల్దార్ గణపతి సమక్షంలో పంచనామా నిర్వహించి కొడంగల్, దౌల్తాబాద్ పోలీస్‌స్టేషన్‌లలో కేసు నమోదు చేయడం జరిగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, టాస్క్ ఫోర్స్ సిబ్బంది పాల్గొన్నారు.



పట్టుకున్న అక్రమ రేషన్‌బియ్యం

## ఈ నెల 23న మెగా జాబ్‌మేళా

**పరిగి, జనవరి 20, ప్రభాతవార్త**

నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకు గాను పరిగి పట్టణంలో ఈ నెల 23న ఉదయం 10.00 గంటలకు మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి షేక్ అబ్దుస్ సుభాన్ నేడు ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రముఖ 50 కంపెనీలలో 5వేల మంది నిరుద్యోగ యువతీయువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు గను పరిగి పట్టణంలోని జిల్లా పరషత్ ఉన్నత పాఠశాల నెం.1లో ఈనెల 23న మెగా బాజ్‌మేళా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఎస్ఎస్‌సి, ఇంటర్, డిగ్రీ ఐఐటి ఎంబిఏ ఎంసిఏ బిఈ బిటెక్ విదార్హతలు గల అభ్యర్థులు జాబ్‌మేళాలో పాల్గొని తమ అర్హత మేరకు ఉపాధి పొందాలని అయన సూచించారు. వైద్యరంగం, మార్కెటింగ్ భవన నిర్మాణరంగం రిటైల్ ఫైనాన్స్ అకౌంట్స్ ఇలాంటి ప్రైవేట్ రంగాలలో పరిశ్రమల యాజమాన్యాలు వారికి అవసరమైన సిబ్బందిని ఎంపిక చేసుకోనున్నారని ఆయన తెలిపారు. ఇతర వివరాలకు జామేళా నిర్వాహకులు మియా సాబ్‌ను 9676047444, 9182477163 నెంబర్లను సంప్రదించాలన్నారు.

## జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుని పరామర్శించిన ఎమ్మెల్యే



రాంరెడ్డిని పరామర్శిస్తున్న షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**నందిగామ, జనవరి 20, ప్రభాతవార్త**

గత కోన్ని రోజులుగా తీవ్ర అస్వస్థతతో ఉన్న జిల్లా కాంగ్రెస్ ఉపా ధ్యక్షుడు కాంగ్రెస్‌సీనియర్ నేత జిల్లెల్ల రాంరెడ్డిని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పరామర్శించారు. భయ్యా ఫికర్ మత్కరో రానున్నవి మనకనీ ్న మంచి రోజులేనన్నారు. ఈ సందర్భంగా రాంరెడ్డి ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు జంగ నిరసింహులు యాదవ్, ఎంపిటిసి కొమ్ము కృష్ణ చంద్రపాల్‌రెడ్డి కాంగ్రెస్‌నాయకులు ప్టిల రాములు కృష్ణారెడ్డి కృష్ణగౌడ్ లింగంగౌడ్ తదితరులు ఉన్నారు.

## మేడ్చల్‌లో స్వచ్ఛ తీర్థ క్యాంపైన్





అయ్యప్ప స్వామి ఆలయం వద్ద నిర్వహించిన స్వచ్ఛ తీర్థ క్యాంపైన్

**మేడ్చల్, జనవరి 20. ప్రభాతవార్త :** స్వచ్ఛ సర్వేక్షణ్ మహా అభియాన్ కార్యక్రమంలో భాగంగా మేడ్చల్ మున్సిపాలిటిలోని అయ్యప్ప స్వామి దేవాలయం వద్ద మున్సిపల్ చైర్మన్ దీపికా నర్సింహరెడ్డి ఆధ్వర్యంలో స్వచ్ఛ తీర్థ క్యాంపైన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. మున్సిపల్ సిబ్బంది శనివారం ఆలయ పరిసర ప్రాంతాలను శుభ్రం చేశారు. స్వచ్ఛ మేడ్చల్ నిర్మాణంలో ప్రజలు భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా చైర్మన్ కోరారు. మున్సిపల్ ఎన్విరాన్మెంటల్ ఇం జనీర్ జ్ఞానేశ్వర్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## ఓటరు నమోదు కార్యక్రమం

**మేడ్చల్, జనవరి 20. ప్రభాతవార్త :** ఓటర్ స్పెషల్ సమ్మరీ రివిజన్ కార్యక్రమంలో భాగంగా మేడ్చల్ మున్సిపల్ పరిధిలోని పోలింగ్ స్టేషన్లల్లో రెండు రోజుల ఓటరు నమోదు కార్యక్రమాన్ని నిర్వహిస్తు న్నామని మున్సిపల్ మేనేజర్ శ్రీదేవి తెలిపారు. శనివారం పోలింగ్ స్టేషన్లల్లో బిఎల్ఓలో ఓటరు నమోదు, సవరణల కోసం ధరఖాస్తులు స్వీకరించారని ఈ సందర్భంగా పేర్కొన్నారు. అదే విదంగా నేడు (ఆదివారం) కూడ ఈ కార్యక్రమం కొనసాగుతుందని, 18 సంవత్స రాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలని కోరారు. ఈ సదవకాన్ని మున్సిపల్ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## ప్రధాన మంత్రి నరేంద్రమోడీ ఆధ్వర్యంలో దేశం అన్ని రంగాల్లో పురోగతి



ద్వాక్రా మహిళలకు చెక్కును అందజేస్తున్న కమిషనర్ వేమనరెడ్డి

**ఘట్‌కేసర్ రూరల్, జనవరి 20, ప్రభాత వార్త:** దేశ ప్రధాన మంత్రి నరేంద్రమోడీ ఆధ్వర్యంలో దేశం అన్ని రంగాల్లో పురోగతి సాధిం చిందని జాతీయ బ్యాంకుల కార్పోరేషన్ అధికారి నవీన్‌కుమార్ షా అన్నారు. పోచారం మున్సిపల్ పరిధిలోని నారపల్లిలో కెనరా బ్యాంకు ఆధ్వర్యంలో వికసిత భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమం శనివారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నవీన్‌కుమార్ షా మాట్లాడుతూ పేద ప్రజల అభ్యున్నతి కొరకు కేంద్ర ప్రభుత్వం పలు సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిందని అన్నారు. ముద్ర రుణాల ద్వారా చిరు వ్యాపారులకు బ్యాంకులు రుణాలు ఇచ్చినట్లు తెలిపారు. దేశ ప్రగతిలో బ్యాంకుల పాత్ర క్రియాశీలకమైందని అన్నా రు. దేశ ప్రధానమంత్రి హయంలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో పయనిస్తుందని అన్నారు. పోచారం మున్సిపల్ కమిషనర్ పి. వేమన రెడ్డి, నారపల్లి బ్యాంకు మేనేజర్ రామవత్ పాండు, కౌన్సిలర్ బద్దం మమతరాణి, మెప్మా అధికారి నర్సింహ, మెడికల్ ఆఫీసర్ శ్రేయ, బాలరాజ్, నాగరాజు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

### జిల్లెడు సర్పంచ్ బాబురావు

**జిల్లెడు చౌదరిగూడ, జనవరి 20,(ప్రభాతవార్త):** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు పరుస్తున్న పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని జిల్లెడు సర్పంచ్ బాబురావు అన్నారు. శనివారం గ్రామంలో వికసిత భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని కేంద్ర ప్రభుత్వం అమలు పరుస్తున్న పథకాలను ప్రజలకు వివరించారు. అనంతరం 2024వ నూతన సంవత్సన క్యాలండర్‌ను అవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏఓ కృష్ణమోహన్, సరళ, తదితరులు పాల్గొన్నారు.

## జింక మృతి

**షాబాద్, జనవరి 20, ప్రభాతవార్త :** జింక మృతి చెందిన సంఘటన షాబాద్ మండల పరిధిలోని చిన్న సోలిపేట్ గ్రామ సమీపంలో శనివారం చోటుచేసుకుంది. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం.... చిన్నసోలిపేట్ గ్రామ సమీపంలో వ్యవసాయ పొలం వద్ద జింక మృతి చెందినట్లు ఉందని తెలిపారు. వెంటనే పోలీసులు ఫోన్ చేశామని గ్రామస్థులు తెలిపారు.





పాఠశాలలో క్యాలెండర్,డైరీలు అందజేస్తున్న దృశ్యం

## ఎఫ్ఎల్ఎస్‌ను రద్దు చేయాలి : పిఆర్‌టియూ

**యాచారం జనవరి20,ప్రభాతవార్త :** ఎఫ్ఎల్ఎస్‌ను రద్దు చేయాలని పిఆర్‌టియూ టిఎస్ మండల అధ్యక్షుడు మరిపల్లి మహేష్ యాదవ్ కోరారు.శనివారం పిఆర్‌టియూ మండల శాఖ ఆధ్వర్యంలో మండల పరిధిలోని ప్రాథమిక ఉన్నత పాఠశాలల్లో 2024 సంవత్సరానికి సంబంధించిన డైరీలు,వాల్ క్యాలెండర్లు, స్టిక్కర్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రాథమిక పాఠశాల లలో ఎఫ్ఎల్ఎన్ ను అమలు పరుస్తుడడంతో ఉన్నతి కార్యక్రమా లలో ఉపాధ్యాయులు తీవ్ర మానసిక ఒత్తిడికి గురవుతున్నారన్నారు. రాష్ట్రంలో నూతనంగా ఎన్నికైన ప్రభుత్వం ఉపాధ్యాయులు దీర్ఘకాలంగా ఎదుర్కొంటున్న బదిలీలు,పదోన్నతులు వంటి సమస్యలను సమస్యలను పరిష్కరించాలని కోరారు.ఉపాధ్యాయులు పాలిట శాపంగా మారిన సిపిఎస్‌ను రద్దు చేయాలని ఎన్నికలో చెప్పిన ప్రకారం ఓపిఎస్‌ను అమలు చేయాలని కోరారు.ఈ కార్యక్ర మంలో మండల శాఖ అధ్యక్షుడు మహేష్ యాదవ్,గౌరవ అధ్యక్షుడు బోజయ్య,ప్రధాన కార్యదర్శి యాదగిరి,రాష్ట్ర బాధ్యులు తిరుమల్లేష్, యుగేందర్,మహేష్,తదితరులు పాల్గొన్నారు.

## గణిత టాలెంట్ పరీక్ష ప్రశ్నపత్రాలు ఆవిష్కరణ



మండల స్థాయి గణిత ట్యాలెంట్ పరీక్ష ప్రశ్నపాత్రాలను ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయులు

**యాచారం జనవరి20,ప్రభాతవార్త :** మండల స్థాయి గణిత టాలెంట్ పరీక్ష ప్రశ్న పత్రాలను యాచారం మండలంలోని పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు నర్సింలు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మండలంలో తెలుగు మీడియం నుండి ముగ్గురు,ఇంగ్లీష్ మీడియం నుండి ముగ్గురు విద్యార్థులను జిల్లా స్థాయికి ఎంపిక చేసి పంపించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల గణిత ఫోరమ్ అధ్యక్షుడు బాలకృష్ణ,ప్రధాన కార్యదర్శి విజయకుమారి, మల్లీశ్వరి,విజయ భాస్కర్ చారి,పాఠశాల ఉపాధ్యాయులు రాజేందర్, శ్రీనివాస్, గోపాల్,ఆనంద జోసెఫ్,సుజాత,శ్రీదేవి,తదితరులు పాల్గొన్నారు.

## అట్టముక్కలతో నమూనా అయోధ్య రామాలయం



అట్టముక్కలతో రామాలయం తయారు చేసిన చిన్నారి

**బొంరాస్‌పేట్,జనవరి20,ప్రభాతవార్త :** బొంరాస్‌పేట్ మండలంలో రెవెన్యూ శాఖలో విధులు నిర్వహిస్తున్న ఆర్ఐ రవిచారి కుమార్తె సాయిప్రియ అయోధ్య రామునిపై భక్తితో అరచేతిలో రామాలయ మందిరం నామూనాను అట్టముక్కలతో తయారుచేసి పలువురి అభినందనలు అందుకుంది. అయోధ్యలో నిర్మించిన రామాలయం నమూనాను అట్టముక్కల తో కేవలం 15 నిమిషాలలో తయారు చేసిన చిన్నారి.

## విద్యార్థులు ఇష్టపడి చదవాలి

### చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి భీమ్ భరత్



విద్యార్థులకు కరోనా కిట్స్, నోట్ పుస్తకాలు, స్కూల్ బ్యాగ్గులు, అత్యవసర వస్తువులు పంపిణీ చేస్తున్న దృశ్యం

**శంకర్‌పల్లి, జనవరి 20 ప్రభాతవార్త:** విద్యార్థులు ఇష్టపడి చదివి తమ జీవితాలను సార్థకం చేసుకోవాలని చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి భీమ్ భరత్ పిలుపునిచ్చారు. శంకర్‌పల్లి మండలంలోని దొంతంపల్లి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు కరోనా కిట్స్, నోట్ పుస్తకాలు, స్కూల్ బ్యాగ్గులు, అత్యవసర వస్తువులు శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో పేద పిల్లలు ఎక్కువగా చదువుతూ ఉంటారని, అలాంటి వారికి ఇటువంటి సహాయ సహకారాలు అందించడం అభినందనీయమని అన్నారు. విద్యార్థులకు ఈ వస్తువులు పంపిణీ చేసిన దొంతంపల్లి గ్రామానికి చెందిన దాత ఎండి అజీజ్‌ను ఆయన అభినందించారు. భవిష్యత్తులో విద్యార్థులకు సహాయ సహకారాలు అందించాలని కోరారు.పిసిసి టిపిసిసి కార్యదర్శి ఉదయ్‌మోహన్‌రెడ్డి, శంకర్‌పల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జనార్ధన్‌రెడ్డి, మైనార్టీ నాయకులు ఎండి ఎజాజ్, గ్రామ సర్పంచ్ అశ్విని సుధాకర్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు మొహమ్మద్, నాయకులు కృష్ణరెడ్డి, హబూబ్ హుస్సేన్, శామ్,శ్రీకాంత్, ప్రశాంత్ పాల్గొన్నారు.

## పొగొట్టుకున్న సెల్ ఫోన్ అందజేత



సెల్ ఫోన్‌ను అందిస్తున్న ఎస్సై హెడ్ కానిస్టేబుల్

**కొడంగల్ రూరల్, జనవరి 20 (ప్రభాత వార్త):** పొగొట్టుకున్న సెల్ ఫోన్‌ను బాధితుడికి పోలీసులు అందించారు. కొడంగల్ మండలంలోని రుద్రారం గ్రామానికి చెందిన కురువ నరేశ్ తన రెడ్ మీ సెల్ ఫోన్‌ను గత ఐదు నెలల క్రితం ఇంటి దగ్గర జరిగిన వివాహాది కార్యక్రమంలో ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు అపహించారు. దీంతో కొడంగల్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. కొడంగల్ హెడ్ కానిస్టేబుల్ శివరాములుగౌడ్ ఈ సంఘటనపై సీఐఆర్ యాప్ ద్వారా ట్రెస్ చేసి కర్నాటక ముధేల్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని పాకాల గ్రామంలో ఉందని గుర్తించి ఎస్సై భరత్‌రెడ్డి ఆదేశానుసారం అట్టి ఫోన్‌ను స్వాధీనం చేసుకొని కురువ నరేశ్‌కు శనివారం అందించారు.

### శీతాకాలంలోబాదం ఆధారిత ఆరోగ్యకరమైన డెజర్ట్‌ని ప్రయత్నించండి

ఆహారం డెజర్ట్‌లను ఆస్వాదించడానికి అనువైన ఒక సీజన్. ముఖ్యంగా మీరు మధుమేహం వంటి జీవనశైలి వ్యాధులలో బాధపడుతూ వున్నట్లయితే మీరు తినే తీపి వంటకాల గురించి జాగ్రత్తగా ఉండడం చాలా ముఖ్యం. మీరు చలికాలంలో ఏదైనా తీపి పదార్థాలను కోరుకుంటుంటే రుచికరమైన బాదం, క్యారెట్, హల్వా రెసిపీని ప్రయత్నించండి.



ప్రభుత్వ పాఠశాలలో మాచన్నగారి రాఘవేందర్‌రెడ్డి ఏర్పాటు చేసిన సరస్వతి దేవి విగ్రహం

## ప్రభుత్వ పాఠశాలలో సరస్వతి దేవి విగ్రహం ఏర్పాటు

**శంకర్‌పల్లి, జనవరి 20 ప్రభాతవార్త:** శంకర్‌పల్లి మండలం మహాలింగాపురం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో తన సొంత నిధులతో గ్రామానికి చెందిన మాచన్నగారి రాఘవేందర్‌రెడ్డి సరస్వతి దేవి విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. అయోధ్యలో రాముల వారి విగ్రహ ప్రతిష్ట సందర్భంగా తన వంతు సాయంగా ప్రభుత్వ పాఠశాలలో సరస్వతి దేవి విగ్రహాన్ని ఏర్పాటు చేసినట్లు రాఘవేందర్‌రెడ్డి తెలిపారు. అనంతరం జరిగిన సీతారాముల అభిషేక కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. చేవెళ్ల ఎంపి రంజిత్‌రెడ్డి, చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య ఈ విగ్రహావిష్కరణ చేశారు. ఈ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో జడ్‌పిటిసి గోపాల్‌రెడ్డి, ఎంపిటిసి యాదగిరి, మున్సిపల్ చైర్‌పర్సన్ విజయలక్ష్మి ప్రవీణ్‌కుమార్, పిఏసిఎస్ వైస్ చైర్మన్ శశిధర్‌రెడ్డి, పాపారావు, ఉపేందర్‌రెడ్డి, వెంకట్‌రామిరెడ్డి, గోపాల్, శ్రీనాథ్, కాడిగారి నర్సింహారెడ్డి, రవీందర్‌రెడ్డి, చంద్రశేఖర్, మాణిక్యం, చంద్రయ్య, ఆనంద్‌రెడ్డి, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు.

## గణితంపై ఆసక్తి పెంచుకుని వివిధ రంగాల్లో ప్రతిభను కనబరచాలి : ఎంఈవో

**చేవెళ్ల, జనవరి 20 ప్రభాతవార్త :** విద్యార్థులు గణితంపై ఆసక్తి పెంచుకుని వివిధ రంగాల్లో ప్రతిభను కనబరచాలని ఎంఈవో సయ్యద్ అక్బర్ పేర్కొన్నారు. చేవెళ్ల మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి విభాగంలో వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులకు గణిత దినోత్సవంను పురస్కరించుకుని గణితంపై పోటీ పరీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... గణితంపై మక్కువ పెంచుకున్నట్లయితే జీవితంలో అనేక సమస్యలను పరిష్కరించుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చునన్నారు. ఇష్టంతో ప్రాక్టీస్ చేస్తే సులభమైన సబ్జెక్ట్ అని తెలిపారు. అనంతరం ప్రతిభ చాటిన విద్యార్థుల పేర్లను తెలిపారు. అదేవిధంగా ఈ నెల 22 హయత్‌నగర్‌లో నిర్వహించే జిల్లాస్థాయి పోటీలలో విద్యార్థులు పాల్గొని మంచి ప్రతిభను కనబరచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ బి.శ్రీ నివాస్, అంతారం, చేవెళ్ల ప్రధానోపాధ్యాయులు రామారావు, శ్రీధర్,ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఎయిడ్స్ వ్యాధిపట్ల అవగాహన కలిగి ఉండాలి

### వైఆర్ జీకేర్ జోనల్ సూపర్ వైజర్ రాములు

**చేవెళ్ల, జనవరి 20 ప్రభాతవార్త :** ప్రతి ఒక్కరూ ఎయిడ్స్ వ్యాధి పట్ల అవగాహన కలిగి ఉండాలని వైఆర్ జీకేర్ జోనల్ సూపర్ వైజర్ రాములు అన్నారు. చేవెళ్ల మండల పరిధిలోని కందవాడ గ్రామంలో ప్రజలకు ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.18ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరు హెచ్ఐవీ పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఎయిడ్స్ వ్యాధిపట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. ఎయిడ్స్ సోకిన వారిపట్ల వివక్షత చూపరాదన్నారు. హెచ్ఐవీ, టీబీ వ్యాధుల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. ఈ కార్యక్రమంలో లింక్ వర్కర్ అనంతలక్ష్మి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఓటరు నమోదు ప్రక్రియ పరిశీలన

**కొడంగల్,జనవరి 20ప్రభాతవార్త** ఓటరు నమోదు ప్రక్రియను స్దానిక తహాశీల్దార్ విజయ్‌కుమార్ పరిశీలించారు.రెండు రోజుల పాటు నిర్వహిస్తున్న ఓటరు నమోదు ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా శనివారం మండల పరిధిలోని కస్తూర్‌పల్లి గ్రామంలోని పోలింగ్ కేంద్రం 261,ఇందనూర్ గ్రామంలోని 262 పోలింగ్ కేంద్రంతో పాటు రావులపల్లి గ్రామంలోని 259,260 పోలింగ్ కేంద్రాలను సందర్శించి ఓటరు నమోదు ప్రక్రియను పరిశీలించారు.ఈ సందర్భంగా 18 సంవత్సరాలు నిండి అర్హులైన యువతి,యువకులకు ఓటరు నమోదుపై అవగాహన కల్పిస్తు ఓటరు నమోదు చేపట్టాలని బీఎల్ఓలకు సూచించారు.తహాశీల్దార్ వెంట రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

## కొడంగల్‌లో ఎంఐఎం పార్టీ నేత అసదుద్దీన్‌కు ఘన స్వాగతం



ఎంఐఎం పార్టీ ఎంపీ అసదుద్దీన్‌కు పూలమాలలతో సన్మానిస్తున్న పార్టీ తాలూకా అద్యక్షులు గుల్షన్

**కొడంగల్,జనవరి 20ప్రభాతవార్త** ఎంఐఎం పార్టీ అధినేత ఎంపీ అసదుద్దీన్ ఓవైసీకి కొడంగల్‌లో ఆ పార్టీ నాయకులు ఘనస్వాగతం పలికారు.శనివారం కర్నాటక రాష్ట్రంలోని గుల్బర్గా జిల్లా కేంద్రంలో జరిగిన పార్టీ కార్యక్రమాలకు హాజరై తిరుగు ప్రయాణంలో కొడంగల్ నియోజకవర్గ కేంద్రం మీదుగా హైద్రాబాద్‌కు వెళ్తుండగా కొడంగల్ పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలోఆ పార్టీ నాయకులు ఘనస్వాగతం పలికారు.ఎంఐఎం పార్టీ తాలూకా అద్యక్షులు ఎస్బీ.గుల్షన్ ఎంఐఎం పార్టీ అధినేత అసదుద్దీన్ ఓవైసీకి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా పార్టీ నాయకులు పెద్ద ఎత్తున అంబేద్కర్ కూడలికి చేరుకొని ఎంఐఎం పార్టీ జిందాబాద్ అంటూ నినాదాలతో హోరెత్తించారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడికి గాయాలు

**మొయినాబాద్, జనవరి 20 ప్రభాతవార్త:** ఉద్యోగానికి వెళుతుండగా కంకటి శ్రీకాంత్ (24) అనే యువకుడు రోడ్డు ప్రమాదానికి గురై కుడికాలు విరిగి తీవ్ర గాయాలకు గురయ్యాడు. ఈ సంఘటన తాజ్‌హోటల్ దగ్గర శుక్రవారం రాత్రి జరిగింది. ఈ సంఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. రాణె ఇంజిన్ వాల్యూకు డ్యూటీకి వస్తుండగా తాజ్ హోటల్ దగ్గర ట్రాక్టర్ డోజర్ వాహనం డ్రైవర్ అతి వేగంగా నడుపుతూ ఎలాంటి సిగ్నల్ ఇవ్వకుండా ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టాడు. దీంతో శ్రీకాంత్ తన వాహనం నుంచి కింద పడిపోయాడు. శ్రీకాంత్ కుడికాలు విరిగి, శరీరంపై రక్తపు గాయాలు అయ్యాయి. ఈ ఫిర్యాదుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

# సంపద సృష్టించే ఆలోచన లేకుండా సంక్షేమ ఫలాలఅమలు ఎలా సాధ్యం

### చేవెళ్ల ఎంపి రంజిత్‌రెడ్డి

**పూడూరు, జనవరి 20, ప్రభాతవార్త :** కాంగ్రెస్ ప్రభుత్వం సంపద సృష్టించే ఆలోచన లేకుండా సంక్షేమ ఫలాల అమలు ఎలా సాధ్యమవుతాయని చేవెళ్ల ఎంపి రంజిత్‌రెడ్డి ప్రశ్నించారు.శనివారం పూడూరు మండల కేంద్రం సమాపంలోని వ్యవసాయక్షేత్రంలో నిర్వహించిన మండల స్థాయి బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమాశేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికల్లో భూటకపు వాగ్దానాలతో ప్రజలను మభ్యపెట్టి గద్దెనెక్కిన కాంగ్రెస్ డిసెంబర్ 9నాటికి రుణమాఫీ చేస్తామని చెప్పి నేటివరకుకూడా రైతులకు రణమాఫీ చేయకపోవడం శోచనీయమన్నారు.ఇచ్చిన ఆరు గ్యారంటీల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించిందని,దీనిని తాము స్వాగతిస్తున్నాంకాని,3500 ప్రైవేట్ బస్సుల పరిస్థితి ఏంటన్నారు.ఎన్నికల సమయంలో బిఆర్ఎస్ ప్రభుత్వం రైతుబంధుకోసం రూ.7500కోట్లు విడుదల చేసిందని,వాటిని రైతులకు అందకుండా ఆపిన కాంగ్రెస్ ఇంతవరకూ రైతుబంధునూ అందజేయకపోవడం ఎంతవరకు సమంజసమన్నారు.పూడూరు ధామగుండం అటవీ ప్రాంతంలో నేవీ రాడార్ ఏర్పాటువల్ల ఈ ప్రాంతంతో జీవించే పశుపక్షాదులతో పాటు,మానవజాతీ మనుగడకు ఇబ్బందులు ఏర్పడుతాయన్న సదుద్దేశంతో ఈ ప్రాంత ప్రజల విన్నపం మేరకు ఈ ప్రాజెక్టును ఇప్పటి వరకు ఏర్పడకుండా తమ ప్రభుత్వమే ఆపిందని వివరించారు. ఇకముందుకూడా ఈ ప్రాంత ప్రజల రక్షణార్థం నేవీరాడార్ రాకుండా చేసే ఉధ్యమాలకు మద్దత్తు ఇస్తామని హామీ ఇచ్చారు.గత ఎన్నికల్లో జరిగిన ఓటమిపై విశ్లేషించుకుంటామని,వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థిని భారీమెజార్టీతో గెలిపించే విధంగా ప్రతికార్యకర్త పనిచేయాలని కోరారు. కెసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శం అని,ప్రజలు మార్పుకోరుకున్నందున బిఆర్ఎస్ ఓటమీపాలు చేందిందని మాజీ ఎమ్మెల్యే



మండల బిఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న చేవెళ్ల ఎంపి రంజిత్‌రెడ్డి,పక్కన మాజీ ఎమ్మెల్యే మహేష్‌రెడ్డి తదితరులు

మహేష్‌రెడ్డి పేర్కొన్నారు.అబద్దాల ప్రచారంతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రజాపాలన చేపట్టి ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా కాలయాపన చేస్తోందని విమర్శించారు.పూడూరులో నేవీ రాడార్ రావడానికి కారణం ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డిఅని,ఇతరులపై నెట్టడం ఎంత వరకు సమంజసమని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఎన్నికల్లో గెలుపు,ఓటమిలు సహజమని, తాను ప్రతి కార్యకర్తకు అండగా ఉండి ప్రజాసమస్యలపై పోరాడుతానని హామీ ఇచ్చారు.వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో పిలిచితే పలికే ఎంపి రంజిత్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించే విధంగా కార్యకర్తలు పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ నాయకులు అనీల్‌రెడ్డి,ఎంపిపి మల్లేశం.జడ్పీటిసి మేఘమాలగుప్తా,మండల పార్టీ అధ్యక్షుడు మహిపాల్‌రెడ్డి,పరిగి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ అజారుద్దీన్,మండల సర్పంచుల సంఘం అద్యక్షుడు అనం తరెడ్డి, సర్పంచ్ బుచ్చన్న,మండల పార్టీ సీనియర్ నాయకులు అజీం,పి నర్సింహ్మారెడ్డి, రాజేందర్‌రెడ్డి,దేవనోనిగూడెం వెంకటయ్య, రాజేందర్, సత్యనారాయణరెడ్డి,ఎల్ సత్యనారాయణ,సిహెచ్ నర్సింహ్మా,పలు గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సైబరాబాద్ సిపి అవినాష్ మహంతి చేతుల మీదుగా అవార్డును అందుకున్న ఎస్ఐ



ఎస్ఐ నర్సింహ్మాగౌడ్‌కు సేవా పతకం అవార్డును అందజేసిన సైబరాబాద్ సిపి

**మేడ్చల్, జనవరి 20, ప్రభాతవార్త** మేడ్చల్ పోలీస్ సబ్ ఇన్స్‌పెక్టర్ నర్సింహ్మాగౌడ్ సేవా పథకం అవార్డును అందుకున్నారు. శనివారం సైబరాబాద్ సిపి అవినాష్ మహంతి చేతుల మీదుగా ఎస్ఐ నర్సింహ్మాగౌడ్ సేవా పథకం అవార్డును అందుకున్నారు. విధి నిర్వాహణలో ఉత్తమ ప్రతిభను చాటిన పోలీసు అధికారులకు ప్రభుత్వం ప్రత్యేక సేవా పతకాలను ప్రతి సంవత్సరం ప్రకటిస్తుంది. కేంద్ర ప్రభుత్వం ప్రకటించే గ్యాలంటరీ అవాకర్డుల మాదిరిగ అత్యుత్తమ సేవలు అందించే పోలీసు అధికారులకు తెలంగాణ ప్రభుత్వం కూడ గత కొన్నేళ్ల నుంచి ఈ అవార్డులను అందజేస్తుంది. ఈ అవార్డులో భాగంగ ఈ సారి మేడ్చల్ పోలీస్‌సబ్ ఇన్స్‌పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న ముచపోతుల నర్సింహ్మాగౌడ్ సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మహంతి చేతుల మీదుగా శనివారం కమిషనరేట్ కార్యాలయంలో అందుకున్నారు.

## ఈ నెల 22న విద్యా సంస్థలకు సెలవు ఇవ్వాలి



డిఇఓ విజయకుమారికి వినతిపత్రం అందజేసిన తపస్ సంఘం ఉపాధ్యాయ నాయకులు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జనవరి 20, ప్రభాతవార్త**

ఈ నెల 22వ తేదీన అయోధ్యలో శ్రీరాముల వారి ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం జరుగుతున్నందున విద్యా సంస్థలకు సెలవు ఇవ్వాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) మేడ్చల్ జిల్లా శాఖ తరపున జిల్లా విద్యాశాఖ అధికారిణి విజయకుమారికి వినతిపత్రాన్ని వారు అందజేశారు. శనివారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని డిఇఓ కార్యాలయంలో డిఇఓ విజయకుమారిని తపస్ ఉపాధ్యాయ సంఘం నాయకులు పలువురు ఆమెను కలిసి వినతిపత్రంను అందజేశారు. అయోధ్యలోని శ్రీరామ మందిరంలో శ్రీరాముని ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం సందర్భంగ సోమవారం దేశమంత పండుగ వాతావరణంలాగ ఉందని, కేంద్ర ప్రభుత్వం పరిధిలో నడుస్తున్నటు వంటి విద్యాసంస్థలకు సెలవు ప్రకటించినందున జిల్లాలోని అన్ని విద్యా సంస్థలకు కూడ సెలవు దినంను ప్రకటించాలని వారు కోరారు. ఈ సందర్భంగ డిఇఓను కలిసిన వారిలో తపస్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు వనం పద్మ, రాష్ట్ర కార్యదర్శి గడప నవీన్, మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజ్‌కుమార్, మేడ్చల్ మండల అధ్యక్షులు వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులచే మాక్ పార్లమెంట్ ఎన్నికలు

**దోమ, జనవరి 20 ప్రభాతవార్త.**మండల పరిదిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కిషాపూర్ పాఠశాలలోవిద్యార్థులు శనివారం నాడు మాక్ పార్లమెంట్ ఎన్నికలు నిర్వహించారు.పాఠశాలలోని 10వ తరగతి విద్యార్థులచేత ఎన్నికలు జరిపారు.ఈ సందర్భముగపాఠశాల ప్రదానోపాధ్యాయులు లాల్యానాయక్ మాట్లాడుతూ పాఠశాల స్థాయిలో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించాడం ద్వారా విద్యార్థులలో ఎన్నికల విధానంపై అవగాహన కల్పించడంజరుగుతుందని అన్నారు.నేటి బాలలే రేపటి భారతదేశాన్ని పాలించే నాయకులు కావున విద్యార్థులు చదువుతో పాటు అనేక రంగాలో నైపుణ్యం కలిగి ఉండాలని సూచించారు.త్వరలో జరిగే పార్లమెంట్ ఎన్నికలు ఏవిదంగానిర్వహిస్తారో అదే మాదిరిగా పాఠశాలలో మాక్ పార్లమెంట్ ను నిర్వహించుకున్నాం అని పేర్కొన్నారు.మొత్తం 10 మంది విద్యార్థులు పోటి చేశారు. అనురాధా, సింధు, సలెహాజాబిన్, ప్రవిన్, సచిన్, రఘురాం, సంధ్యారాణి,భానుప్రియ,కృష్ణ,రాకేష్,మొత్తం 221 మంది విద్యార్థులు ఓటు హక్కు వినియోగించుకున్నారు.

## నేడు తెలంగాణ భవన్‌లో మల్కాజ్‌గిరి పార్లమెంట్ నియోజకవర్గ స్థాయి

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జనవరి 20, ప్రభాతవార్త**

మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా పరిధిలోని మల్కాజ్‌గిరి పార్లమెంట్ నియోజకవర్గ స్థాయి బిఆర్ఎస్ ముఖ్య నేతల సమావేశం ఆదివారం ఉదయం తెలంగాణ భవన్‌లో జరుగుతుందని పార్టీ ముఖ్య నాయకులు పాల్గొనాలని మేడ్చల్ నియోజకవర్గ బిఆర్ఎస్ ఇన్‌చార్జి చామకూర మహేందర్‌రెడ్డి పేర్కొన్నారు. 2024పార్లమెంట్ ఎన్నికలను పురస్కరించుకుని తెలంగాణ భవన్‌లో మల్కాజ్‌గిరి ఎంపి నియోజకవర్గ బిఆర్ఎస్ సమావేశం ఏర్పాటు జరిగిందన్నారు. ఉదయం 10గంటలకు బిఆర్ఎస్ ముఖ్య నాయకుల సమావేశం ప్రారంభం కానుందని ఆయన తెలిపారు. మల్కాజ్‌గిరి ఎంపి పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మేయర్లు, వివిధ చైర్మన్లు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ ముఖ్య నేతలు పాల్గొనటం జరుగుతుందన్నారు. వచ్చె పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ అనుచరించాల్సిన వ్యూహంపై చర్చించనున్నారు. పార్టీ ముఖ్య నాయకుల అభిప్రాయాలు తీసుకుని ఎన్నికల్లో ముందుకు వెళ్లటానికి కార్యాచరణను రూపొందించనున్నట్లు తెలిపారు. త్వరలోనే మల్కాజ్‌గిరి ఎంపి స్థానంకు బిఆర్ఎస్ నుంచి పోటీ చేయటానికి అభ్యర్థిని కూడ ఖరారు చేసే అవకాశం ఉంటుందని పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి.

## టెన్త్ విద్యార్థులు మంచి ఫలితాలు సాధించాలి



ఉద్దెమర్రి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన సమావేశం

**శామీర్‌పేట, జనవరి 20, ప్రభాతవార్త**

పదవతరగతి పరీక్షల్లో ఈ సారి విద్యార్థులు మంచి ఫలితాలు సాధించాలని ఉద్దెమర్రి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చైర్మన్ రాజిగల్ల నర్సింహ్మా విద్యార్థులకు సూచించారు. శనివారం మూడుచింతలపల్లి మండలంలోని ఉద్దెమర్రి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ కమిటీ సమావేశం జరిగింది. దీనిలో పాల్గొన్న చైర్మన్ రాజిగల్ల నర్సింహ్మా మాట్లాడుతూ ఈ సారి పదవతరగతి విద్యార్థులు అందరు కూడ పరీక్షల్లో మంచి మార్కులు సాధించి ఉత్తీర్ణులు కావాలని సూచించారు. తల్లిదండ్రుల సలహాలు, సూచనలు తీసుకుని ఉపాధ్యాయులు విద్యార్థులు మంచి ప్రతిభను చాటటానికి కృషి చేయాలన్నారు. విద్యార్థులు మంచి ఫలితాలు సాధించటానికి కార్యచరణను సిద్దం చేసి విద్యార్థులకు మార్గదర్శనం చేయాలని సూచించారు. విద్యార్థుల తల్లిదండ్రులు కూడ పలు సూచనలు తెలియజేశారు. ఈ సమావేశంలో ఆ పాఠశాల చైర్మన్‌తో పాటు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పేరెంట్స్, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘట్‌కేసర్‌లో వికసిత భారత్ సంకల్పయాత్ర



వికసిత భారత్ సంకల్పయాత్రలో కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల పోస్టర్‌ను ప్రదర్శిస్తున్న అధికారులు

**ఘట్‌కేసర్, జనవరి 20, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్‌లో శనివారం వికసితభారత్ సంకల్పయాత్ర కార్యక్రమం జరిగింది. మున్సిపల్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వివిధ బ్యాంకుల అధికారులు, పోస్టల్, గ్యాస్ సిబ్బంది పాల్గొని పలు అంశాలపై అవగాహన కలి ్పంచారు. ఈసందర్భంగా స్వయం సహాయక సంఘాల సభ్యులకు బ్యాంకు అధికారి ఋణాల మంజూరు చెక్కును అందజేశారు. ఆయుష్మాన్‌భారత్, ప్రధానమంత్రి జన్‌ఆరోగ్యయోజన, పోషణఅభియాన్, ఉజ్వల 2.0, పీఎం ఆవాజ్ యోజన తదితర స్టాళ్లను ప్రదర్శించారు. వివిధ కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధిపొందిన వారి ప్రయోజనాలు, సూచనలు తెలియజేశారు. కేంద్రం అందిస్తున్న సంక్షేమ పథకాలతో ప్రజలకు కల్గుతున్న మేలును అధికారులు వివరించారు. వికసిత్‌భారత్ సంకల్ప యాత్ర ప్రజల్లో ఆకాంక్షను, గౌరవాన్ని పెంచి రాజకీయ, అధికార స్థాయిలో పని సంస్కృతిలో మార్పు తీసుకువచ్చిందని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో దిల్లీలోని నేషనల్ దివ్యాఙ్గాన్ ఫైనాన్స్ డవలప్‌మెంట్ కార్పొరేషన్ సీఎండి-సంయుక్త కార్యదర్శి, జిల్లా ప్రభారీ అధికారి నవీన్‌కుమార్‌షా, మేడ్చల్ జిల్లా లీడ్‌బ్యాంక్ మేనేజర్ ఐ.శ్రీనివాసులు, వైద్యాధికారి ఫణీంద్రరెడ్డి, పోస్ట్‌మాస్టర్ సిద్దార్థ, మున్సిపల్ బిజెపి అధ్యక్షులు విప్పర్ల హనుమాన్, సీబీఎఫ్‌సీ సభ్యులు కొమ్మిడి మహిపాల్‌రెడ్డి, మెప్మా ఎపిఎం నర్సింహ్మా, ఆశావర్కర్లు, అంగన్‌వాడీటీచర్లు, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

# త్రిశంకు స్వర్గంలో సర్పంచులు..!

**చేసిన అప్పులు ఎలా తీరుతాయి**
**ఆందోళన చెందుతున్న ప్రథమ పౌరులు**
**నేడు సర్పంచులు గెలిచిన రోజు**
**ప్రథమ పౌరుల పదవీకాలం పది రోజులే**

**నందిగామ, జనవరి 20, ప్రభాతవార్త** ప్రథమ పౌరులు అంటేనే గ్రామ పంచాయతీల ప్రగతి రథసారథులు అభివృద్ధి సంక్షేమాన్ని రెండు కళ్ళలా భావించి ప్రజలకు సేవలు అందించిన సర్పంచులు ఎన్నికై నేటికి ఐదు సంవత్సరాలు పూర్తయ్యాయి. ఈ నెల 31 నాటికి వీరి పది కాలం ముగియనుంది. అభివృద్ధి పనుల్లో భాగంగా గత ప్రభుత్వం ఆదేశించిన క్రమంలో అధికారులు హడావుడి చేసి పనులు పూర్తి చేసిన నిధులు విడుదల కాకపోవడంతో అప్పులు చేసి పనులు నిర్వహించిన మండలం లోని ఆయన గ్రామాల సర్పంచుల పరిస్థితి ముందు గొయ్యి వెనుక నుయిలా మారి త్రిశంకు స్వర్గంలో కొట్టుమిట్టడుతున్నారు. పనుల్లో చేసిన అప్పులు వడ్డీలు ఎక్కువ కావడంతో పాటు నిధులు విడుదల అవుతాయా? లేదా అనేది అర్థం కాని పరిస్థితి నెలకొందని



శిథిలావస్థలో ఉన్న రంగాపూర్ గ్రామపంచాయతీ భవనం

సర్పంచులు ఆందోళన చెందుతన్నారు. సర్పచుల పదవీకాలం కేవలం పది రోజులు ఉండడంతో మా పరిస్థితి ఏంటీ? ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోతే ఆత్మహత్యలే శరణ్యమని సర్పంచులు మనోవేదన వెళ్లగకుతున్నారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగా బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రతిపక్ష పాత్ర వస్తుంది. గ్రామ పంచాయతీలకు ప్రభుత్వం ప్రతి నెల చెల్లించాల్సిన బిల్లులు జమ చేయడంలో బిఆర్ఎస్ ప్రభుత్వం జాప ్యం తో పంచాయతీలకు నిధులు రాక అప్పులపాలయ్యా మని సర్పంచులు పనులు చేయలేక ఆందోళన చెందు తున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి కోసం చేసిన ఏర్పాట్లలో భాగంగా గ్రామాల వెలుపల నిర్మిం చిన డంపిగ్ యార్ట్ పారిశుద్ధ్య నిర్వహనకోసం పరితహారం కోసం గ్రామపంచాయతీలో విధిగా ట్రాక్టర్లు ట్యాంకర్లు ప్రభుత్వం అందజేసింది. గ్రామ పంచాయతీ నిబంధనల ప్రకారం ట్రాక్టర్ల ద్వారా రోజుకు గ్రామాలలో చెత్తను సేకరించడంతోపాటు హరితహారంలో నాటిన మొక్కలకు నీటిని అందిస్తూ సంరక్షిస్తున్నారు. పల్లెప్రగతి వనం తెలంగాణ రాష్ట్ర క్రీడ ప్రాంగణాలు వైకుంఠ దామాలు సిసిరోడ్లు వంటి ఎన్నో మౌళిక వసతులను పూర్తి చేయడంలో సర్పంచులు తమ సొంత డబ్బులను పెట్టి పనులు నిర్వహించినట్లు కొంత మంది గోడు వెళ్లబోసుకుంటున్నారు. ఐదు సంవత్సరాలు ప్రజలకు సేవలందిండం కోసం సర్పంచ్‌గా ఎన్నికైన పాపానికి తమ సొంత డబ్బులను వెచ్చించుకోవాల్సి వచ్చిఅప్పుల పాలైనట్లు సర్పంచులు దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్లాడుతున్నట్లు చెబుతున్నారు. ఇప్పటికైన సర్పంచుల దయానీయ పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని కాగ్రెస్ ప్రభుత్వం సిఎం రేవంత్‌రెడ్డి చొరవ చూపి పంచాయతీలో జమ కావాల్సిన బకాయిలను త్వరగా విడుదల చేసేలా మరికొన్ని నెలలు సర్పంచుల పదవీకాలం పొడించాలని ఈ విషయంలో షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రత్యేక శ్రద్ధ చూపాలని మొరపెట్టుకున్నారు.